నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 14, జూలై 2023 16 పేజీలు





## కార్మికుల సమ్మెకు రాజకీయ పక్షాల

# సంఘీభావం

- 8వ రోజుకు చేరిన సమ్మె
- రోజుకో కార్యక్రమం చేపడుతున్న కార్మికులు
- ప్రభుత్వం స్పందించాలని డిమాండ్

ప్రభాతవార్త సూర్యపేట : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 8వ రోజుకు చేరింది. ఈనెల 6న రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు సమ్మె చేపట్టిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 50వేల మంది గ్రామపంచాయితీ కార్మికులు, బిల్ కలెక్టర్లు, కారోబార్లు తమ డిమాండ్ల సాధనకు సమ్మె చేపట్టారు. 8 రోజులు గడిచినా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమంటున్నారు. గ్రామాలలో పనులు స్థంభించిపోతున్నప్పటికీ కార్మిక సంఘ నాయకులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమని కార్మిక సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె కొనసాగిస్తున్నారు. ఎక్కడ చూసినా సిఐటియు నాయకులు సమ్మె శిబిరాల వద్ద కార్మికులకు మద్దతు తెలుపుతూ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. ఈక్రమం లోనే వివిధ రాజకీయ పక్షాల నాయకులు సమ్మె చేస్తున్న శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలుపుతున్నారు. కార్మికులు కూడా రోజుకొక కార్యక్రమాన్ని శిబిరాల వద్ద నిర్వహిస్తుండటంతో పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొంటూ ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు

వివరాలు 2 లో..

## ఆదర్శ బడుల్లో వృత్తివిద్య ద్వారా

# మెలకువలు

- నైపుణ్య శిక్షణ..స్వయం ఉపాధికి భరోసా
- ఉత్తీర్ణత సాధించిన వారికి ధృవపత్రం
- కోర్సులు పూర్తిచేసిన వారికి విస్తృత అవకాశాలంటున్న విద్యాశాఖ అధికారులు



ప్రభాతవార్త-నల్లగొండ

పల్లె ప్రాంతానికి చెందిన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధిస్తూ ఉన్నత చదువులపై వైపు ప్రోత్సహించడంలో ఆదర్శ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు ప్రధాన పోషిస్తున్నాయి. ఉన్నత విద్యకు వెళ్లలేని వారి సౌకర్యార్థం ఆదర్శ బడుల్లో వృత్తివిద్యలో శిక్షణ ఇస్తున్నారు. ఇందులో వృత్తివిద్యా కోర్సులు 10 ఉన్నాయి. ప్రధానంగా హెల్త్‌కేర్, వ్యవసాయం, కుట్లు, అల్లికలు, ఎలక్ట్రానిక్ వస్తువుల మరమ్మత్తులు తదితర అంశాలున్నాయి.

2 లో..



# ఐడి సంచులా.. స్త్రాలా....?

- బరువే బరువు.. భారంగా చదువు
- బ్యాగు బరువుతో ఆరోగ్యానికి దెబ్బ

నల్లగొండటౌన్ ప్రభాతవార్త : ఆడుతూ.. పాడుతూ గడపాల్సిన బాల్యం పుస్తకాల బరువుతో భారంగా మారుతోంది. బ్యాగు నిండా పుస్తకాల మోతతో చిన్నారులు అల్లాడిపోతున్నారు. తమ సామర్థ్యానికి మించిన బరువును మోయలేక వారి నడుములు ఒంగి పోతున్నాయి. ఇక రెండు, మూడు అంతస్థుల... తరగతి గదులలోకి వెళ్లాలంటే విద్యార్థులకు నరకమే. పుస్తక భారంతో విద్యార్థి శారీరక ఎదుగుదల ప్రమాదంలో పడుతున్నా ప్రభుత్వా... మాత్రం పట్టడం లేదు. పుస్తకాల బరువు విద్యార్థి శరీర బరువు... 10శాతానికి మించకూడదని చిల్డ్రన్స్ స్కూల్‌బ్యాగ్ యాక్ట్-2006 చెపుతున్నా రెట్టింపు (100శాతంపైగా) బరువుతో విద్యా... నడ్డి విరిగిపోతుంది. నర్సరీ, ఎల్‌కెజి, యుకేజి విద్యార్థులు అసలు పుస్తకాలే మోయవద్దని చట్టం చెపుతున్నా పట్టించుకున్న నాధుడే లేదు.



## రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



16 లో..

ఆలేరు, ప్రభాతవార్త : రైతుల శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పట్టణ కేంద్రంలో ఏఎస్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి

# బడి సంచులా.. బస్తాలా....?

మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి జిల్లాలో 1000పైగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో దాదాపు 3లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీటిలో రెండు, మూడు అంతస్థుల భవనాలలో తరగతులు నిర్వహిస్తున్న స్కూళ్లే అత్యధికం. అసలే బ్యాగు బరువు, పైగా రెండు, మూడు అంతస్థులలో తరగతి. దీంతో విద్యార్థులు తంటాలు పడాల్సి వస్తోంది. పాఠశాల విద్యాశాఖ నిర్వహించిన సర్వేలో విద్యార్థుల ఉన్న పుస్తకాలు తూచారు. నగరంలోని ఓ కార్పోరేట్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి బ్యాగులో 15కిలోల బరువున్న 38 పుస్తకాలు, యాదా ద్రి జిల్లా చౌటుప్పల్‌లోని ఒక బడిలో 1వ తరగతి విద్యార్థి వద్ద 7 కిలోల బరువున్న 26పుస్తకాలు,సూర్యపేటలోని ఒక కార్పోరేట్ స్కూల్‌లో10వ తరగతి విద్యార్థి వద్ద 25 కిలోల బరువున్న 35 పుస్తకాలు ఉన్నట్లు గుర్తిం చారు. ప్రాథమిక పాఠశాలల్లో పరిశీలిస్తే పుస్తకాల సంచి బరువు 1,5 కిలోల నుండి 8.5 కిలోలకు మించలేదని తేల్చారు.ప్రస్తుతం యుకెజిచదివే విద్యార్థి 14 కిలోలు ఉంటే,అతని స్కూల్ బ్యాగ్ బరువే 3.5కిలోలకుపైగా ఉంటుందని విద్యాశాఖ అంచనా వేసింది. 3వ తరగతి విద్యార్థి బరువు 22 కిలోలు ఉంటే అతని పుస్తకాలు బరువు 8 కిలోలకు పైగా ఉంటుంది. ఇక 35 కిలోల బరువు ఉండే 7వ తరగతి విద్యార్థి పుస్తకాల బరువు 10కిలోలకు పైగా ఉంటోంది.

**– చట్టం ఏం చెబుతుందంటే..**

నర్సరీ,ఎల్‌కెజి, యూకేజి విద్యార్థులు స్కూల్ బ్యాగ్ మోయకూడదు. ఇతర తరగతులవారు విద్యార్థి శరీర బరువు కంటే స్కూల్ బ్యాగ్ బరువు 10శాతానికి మించి ఉండకూడదు. స్కూల్ బ్యాగ్ బరువు, రోజువారీ తెచ్చుకోవలసిన పుస్తకాలపై శాస్త్రీయ అంచనాతో పాఠశాలలు తల్లిదం డ్రులకు మార్గదర్శకాలివ్వాలి. ప్రభుత్వ పాఠశాలల్లో విధ్యార్థులు పుస్తకాలను స్కూల్‌లోనే దాచుకునేందుకు లాకర్ల ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి. ప్రైవేట్ పాఠశాలల్లో యాజమాన్యాలే విద్యార్థుల పుస్తకాలను స్కూల్‌లో పెట్టుకునేందుకు (రోజు అవసరం లేనివి ఇంటికి తీసుకెళ్లి మోసుకు రావడం తగ్గించేందుకు) ప్రతి విద్యార్థికి లాకర్లు, డెస్కులు ఏర్పాటు చేయాలి. వీటిని ఏర్పాటు చేయకపోయినా, నిబంధనలు పాటించకపోయినా ఆయా స్కూళ్లపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి. రూ.3లక్షల వరకు జరిమా నాలు విధించవచ్చు. నిబందనలు పాటించకపోతే గుర్తింపును రద్దు చేయవచ్చు.

**– బ్యాగు బరువుతో ఆరోగ్యానికి దెబ్బ...**

విద్యార్థి బ్యాగు బరువు అధికంగా ఉంటే శరీర ఎదుగుదల దెబ్బతింటుంది. ఎముకలు, కండరాల పెరుగుదలపై ప్రభావం పడుతుంది. మెడ, భుజాలు, వెన్నుపూస పైభాగం, కిందిభాగం దెబ్బతిని వెన్నునొప్పి వస్తుంది. భుజాలు ముందుకు వంగిపోవడంతోపాటు కిందకు ఒంగిపోతాయి. వెన్నెముక ఒంగిపోయి శ్వాస సరిగా పీల్చుకోలేని పరిస్థితి వస్తుందని, ఆయాసం పెరుగుతుందని వైద్యులు చెపుతున్నారు.

# కార్మికుల సమ్మెకు రాజకీయ పక్షాల సంఘీభావం



మొదటి పేజీ తరువాయి

సంధిస్తున్నారు. వారం రోజులు గడిచినా ప్రభుత్వం స్పందించకపోవడాన్ని తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. గ్రామాలలో చెత్త పేరుకుపోయింది. మురుగు కాలువలను శుభ్రం చేసే నాధుడే కరువయా ్యరు. మురుగు కాలువల వద్ద దుర్గంధం వెదజల్లుతుంది. ముక్కుమీద వేలేసుకొని వెళ్లాల్సి న పరిస్థితి నెలకొంది. గ్రామపంచాయితీకి సంబంధించిన పనులన్నీ స్తంభించి పోయాయి. సూర్యపేట జిల్లాలోని 23 మండలకేంద్రాలలో సమ్మె కొనసాగుతుంది. 475 గ్రామాలకు చెందిన 3వేల మంది కార్మికులు ఆయా మండలకేంద్రాలలో సమ్మెలో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో గురువారం ఆత్మకూర్(ఎస్) మండలకేంద్రంలో సమె ్మ చేస్తున్న కార్మికులకురాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు సంఘీభావం తెలిపారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 51 జివోను రద్దు చేసి జివోనెం.60ను అమలు చేసి మున్సిపల్ కార్మికులతో సమానంగా వేతనాలు చెల్లించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో వారు చేసిన సేవలను గుర్తు చేశారు. అవార్డులేమో రా ష్ట్ర ప్రభుత్వానికి, ఆకలికేకలు మా త్రం కార్మికులకా అని ప్రశ్నిం చారు. గ్రామపంచాయితీ కారి ్మకుల దీక్షలకు భారతీయ జనతాపార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుంద న్నారు. అదేవిధంగా చివ్వెంల మండలకేంద్రంలో కూడా కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంకినేని వెంక టేశ్వరరావు సంఘీభావం తెలిపారు. నడిగూడెంలో సమ్మె చేస్తున్న కార్మికులకు కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి సంఘీభావం తెలిపారు. హుజూర్‌నగర్‌లో సిపిఐ నాయకులు కార్మికుల సమ్మెకు మద్ద తిచ్చారు. కోదాడలో సమ్మె చేస్తున్న కార్మికులకు టిపిసిసి ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి మద్దతు తెలిపారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పెన్‌పహాడ్, నేరేడుచర్ల, మేళ్లచెరువు, అనంతగిరి, మఠంపల్లి తదితర మండలాలలో కూడా కార్మికులు సమ్మెను ఉధృతం చేయడంతో స ్పందించిన వివిధ రాజకీయ పక్షాల నాయకులు వారి సమస్యల పరిష్కారానికి మద్దతిస్తున్నారు. కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, బిజెపి, సిఐటియు, వ్యవసాయ కార్మికసంఘం నాయకులు నిత్యం సమ్మె శిబిరాలకు చేరుకొని వారికి ధైర్యం చెపుతున్నారు. సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఒక రూ.1000ల వేతనం పెంచి చేతులు దులుపుకుంటే సరిపోతుందా అని రాజకీయ పక్షాల నాయకులు ప్రశ ్నస్తున్నారు. 8 గంటల పనివిధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలంటున్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా గ్రామాలలో అదనంగా పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. కనీస వేతన చట్టం అ మలు చేయకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అంటున్నారు. వర్షాలు కురుస్తున్నాయి.



వాతావరణంలో మార్పు వచ్చింది. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. ఈ క్రమంలో గ్రామాల వీధులన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలి. లేని పక్షంలో సమస ్యలు ఉత్పన్నమవుతాయి. ప్రజలు సీజనల్ వ్యాధులబారిన పడే అవకాశాలు లేకపోలేదు. పరిస్థి తులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం స్పందించి వారి సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని పలు రాజకీయ పక్షాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## అన్నివర్గాల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ కృషి : మాజీ స్పీకర్ మధుసూధనాచారి

**మిర్యాలగూడ క్రైం, జూలై 13 ప్రభాతవార్త :**

మిర్యాలగూడ పట్టణంలోని నార్కట్‌ల్లి–అద్దంకి బైపాస్ వెంట రూ.10లక్షల సిడిపి నిధులతో నిర్మిస్తున్న కమ్యూనిటీహాల్‌కు గురువారం మాజీ స్పీకర్ సరికొండ మధుసూధనాచారి, మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు శంకుస్థాపన చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ చేస్తున్న కృషి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంకెన కరుణాకర్‌రెడ్డి, అగ్రోస్ చైర్మన్ విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ బడుల్లో వృత్తివిద్య ద్వారా మెలకువలు

మొదటి పేజీ తరువాయి

ఇందులో ఏటా జులై నుంచి మార్చి వరకు శిక్షణ ఏర్పాటు చేస్తారు. మెలకువలు నేర్పించి విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దుతున్నారు.

**ఉత్తీర్ణత సాధిస్తే ధృవపత్రం..**

ఆదర్శ పాఠశాలలు, కళాశాలల్లో 9 నుంచి 12వ తరగతి వరకు నాలుగు దశల్లో శిక్షణ ఉంటుంది. ప్రతి పాఠశాలలో రెండు కోర్సులను అమలు చేస్తున్నారు. నెలకోసారి క్షేత్రస్థాయికి తీసుకెళతారు. అక్కడి పరిస్థితులపై అవగాహన కల్పిస్తారు. 9, 11వ తరగతిలో ఇంటర్నల్ పరీక్ష నిర్వహిస్తారు. బోర్డు నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి ధృవపత్రం ఇస్తారు. తద్వారా స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉంటుంది. వివిధ సంస్థల్లో ఉద్యోగాలు పొందవచ్చు. స్వయం ఉపాధికి రుణాలు పొందేందుకు ఆస్కారం ఉంది.

**కోర్సులకు డిమాండ్...**

అనేకమంది ఇంటర్ తర్వాత చదువు మానేస్తున్నారు. పై తరగతులకు వెళ్లలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరందరికి నైపుణ్య శిక్షణ భరోసానిస్తోంది. కంప్యూటర్, అకౌంటెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, హార్డ్‌వేర్ రంగాల్లో ఉపాధి లభిస్తోంది. బ్యూటీ వెల్‌నెస్; శారీడ్రాప్, ఫేస్‌వాష్, పెళ్లికూతురు ముస్తాబు కోర్సులకు డిమాండ్ ఉంది. సాగురంగంలో ఆధునిక పద్ధతుల ద్వారా అధిక మొత్తంలో ఆర్జించే విషయాలను తెలుసుకోవడానికి వీలు కలుగుతుంది.

**విస్తృతంగా అవకాశాలు...**

పది, ఇంటర్ చదువులతో పాటు వివిధ అంశాల్లో శిక్షణ పొందిన వారికి ఉపాధి అవకాశాలు చూపుతున్నాం.ఆదర్శ బడులు, ఇంటర్ స్థాయిలో ఎంపిక చేసిన విద్యాలయాలో ్ల వృత్తి విద్య కోర్సుల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నాం. ఉన్నత చదువులు చదవకున్నా సొంతూళ్లలోనే ఉపాధి పొందవచ్చు.

# 15న మిర్యాలగూడ మార్కెట్ కమిటి ప్రమాణ స్వీకార మహోత్సవం



**మిర్యాలగూడ రూరల్, జూలై 13 ప్రభాతవార్త**

మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన పాలకవర్గం ఈనెల 15న మధ్యాహ్నం 2గంటలకు ప్రమాణ స్వీకారం చేయనుంది. గురువారం మార్కెట్‌యార్డులో ఎఎంసి నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఏర్పాట్లను స్వయంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డిలు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ దుర్గపూడి నారాయణరెడ్డి, కుందూరు వీరకోటిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, పాక్స్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్ ఉచిత శిక్షణకు అర్హత పరీక్ష

**ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ :**

తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉపాధి నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రం (తెలంగాణ బిసి స్టడీ సర్కిల్) నల్లగొండ, సూర్యాపేట మరియు యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన అర్హులైన బిసి, ఇబిసి, ఎస్‌సి మరియు ఎస్‌టి అభ్యర్థులకు యుపియస్‌సి సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్ 2024 పరీక్షకి ఉచిత శిక్షణ కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల చేసుకున్న అభ్యర్థులకు ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్ తేది 16.7.2023న నిర్వహించబడుచున్నది. వివరాల కోసం ఫోన్ నెంబర్ 08682 220007 తెలంగాణ రాష్ట్ర బిసి స్టడీ సర్కిల్ నల్లగొండ నందు సంప్రదించగలరు.

# గొల్ల కురుమలకు నగదు బదిలీ తక్షణమే అమలు చేయాలి

నాగారం 13 ప్రభాతవార్త

గొల్ల కురుమలకు తక్షణమే నగదు బదిలీ అమలు చేయాలని జీఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అన్నారు. గురువారం నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో జీఎంపిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఎన్నికలు వస్తే తప్ప యాదవులు ప్రభుత్వానికి యాదికి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వానికి రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని నేటికి నాలుగు నెలలు కావస్తున్న ఇప్పటి వరకు గొర్రెల పంపిణీ చేయకపోవడం బాధాకరమైన విషయం అని అన్నారు. జీఎంపిఎస్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు మరియు ప్రజాప్రతినిధులకు గొల్ల కురుమల అందరికి రెండో విడత నగదు బదిలీ చేయాలని మెమోరాండాల ద్వారా ధర్నాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకపోవడం జరిగింది కాని ప్రస్తుత ప్రభుత్వం గొల్ల కురుమలతో ఎన్నికల జిమ్మిక్కులు చేస్తున్నది తప్ప ప్రభుత్వానికి గొల్ల కురుమల మీద ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. యాదవులందరికి డబల్ బెడ్ రూం ఇళ్ల స్థలాలు ఇళ్లు నిర్మించుకోవడానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్



చేశారు. చదువుకున్న యాదవ విద్యార్థులందరికి ఉద్యోగం విద్యా ఉపాధి అవకాశాలు కల్పించి మా సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి గొల్ల కురుమలు తగిన గుణపాఠం చెప్పుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సొసైటీ అధ్యక్షులు అంజయ్య, వీరన్న, శ్రీను, వీరమల్లు, భద్రయ్య, అవిలయ్య, యాదగిరి, గణేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భీమా కొరకు దరఖాస్తులు ఆహ్వానం

కేతేపల్లి, జూలై 13, ప్రభాతవార్త:

2023 సంవత్సరానికి సంబంధించి రైతు భీమా కొరకు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుంది. తేది 18.06.2023 నాటికి కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు వచ్చి మరియు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసులో ఉన్న రైతులు అందరూ కూడా కేతేపల్లి, భీమారం, ఇప్పలగూడెం గ్రామాలలో ఉన్న రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి మీ యొక్క దరఖాస్తులను స్వయంగా పట్టాదారు (రైతు)వచ్చి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా వ్యవసాయశాఖ తరపున తెలియజేయడం జరుగుతున్నది. గతంలో రైతుభీమా చేయించుకొని నామిని మార్పుకోదలచిన వారు కూడా స్వయంగా వచ్చి తమ దరఖాస్తులు సమర్పించగలరని తెలిపారు. రైతుభీమా కొరకు కావలసిన పత్రాలు రైతు పట్టాదారు పాస్



పుస్తకం, భీమా చేయించుకొనే రైతు ఆధార్‌కార్డు, నామినీ ఆధార్‌కార్డు, గమనిక: భీమా చేయించుకునే రైతు తప్పనిసరిగా రావాలన్నారు. తేది 05.08.2023తో గడువు ముగుస్తుందని తెలిపారు.

# రైతుల జోలికివస్తే తరిమి కొడతాంఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,13జులై,ప్రభాతవార్త:

రైతుల కష్టాలు తీర్చేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవసాయానికి 24గంటల ఉచిత కరెంటు ఇస్తుంటే అసలు ఉచిత కరెంటు అవసరం లేదంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడటం రైతులను అవమానించడమే అని , రైతుల జోలికి వస్తే రేవంత్‌రెడ్డిని, కాంగ్రెస్ పార్టీని రైతులు తరిమి కొట్టడం ఖాయం అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బిఆర్ఎస్ ,రైతుల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలపై కెటిఆర్ పిలుపుమేరకు ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ టిడిపి, కాంగ్రెస్ పాలనతో వ్యవసాయానికి సరిపడా కరెంటు లేక రైతులు ఇబ్బందులు పడ్డారని,స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ కరెంటు కష్టాలు పారద్రోలి వ్యవసాయాన్ని పండుగలా మార్చారన్నారు.మళ్లీ పాత కాలాన్ని తీసుకురావాలని భావిస్తున్న కాంగ్రెస్‌కు రైతులే తగిన రీతిలో బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆల్లంపల్లి నరసింహ, ఎంపిపి వంగాల ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటిసి కేతావత్



బాలు, జెడ్పీటిసి సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్, యుగంధర్‌రెడ్డి,టివిఎన్ రెడ్డి ,దస్రునాయక్,లోకసాని తిరుపతయ్య,రాజినేని వెంకటేశ్వర్‌రావు, ముత్యాల సర్వయ్య, చింతపల్లి సుబాష్, రహత్ అలీ, పలాశ్ల ప్రవీణ్‌రెడ్డి, బాలయ్య, శ్రీనివాస్‌రావు,లింగారెడ్డి, విద్యాసాగర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, దేవేందర్‌నాయక్, వేముల రాజు, జంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, పొట్ట మధు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీని కలిసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి

గుర్రంపోడ్, జూలై 13, ప్రభాతవార్త:

హైదరాబాద్‌లో కర్మన్‌ఘాట్ గార్డెన్‌లో పీఆర్‌టియు మీటింగుకు ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్‌రెడ్డిని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు.

# రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ ధర్నా

కనగల్, జూలై 13 ప్రభాతవార్త

రేవంత్‌రెడ్డి రైతులకు ఉచితంగా ఇచ్చే 24 గంటల విద్యుత్ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి శాఖ మంత్రి కెటిఆర్ పిలుపు మేరకు గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ జిల్లా స్థాయి, మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ వేగవంతం చేయాలి : అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

నిడమనూరు, జూలై 13 ప్రభాతవార్త

మిల్లర్లు సీఎంఆర్ కింద బియ్యం డెలివరీని వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు సూచించారు. గురువారం మండలంలోని రాఘవ సాయి మిల్లును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా



డుతూ నల్లగొండ జిల్లాలో సీఎంఆర్ కింద ఖరీఫ్, రబీ సీజన్లలో డెలివరీ చేస్తున్నారని వాటిని మరింత వేగవంతం చేయాలని కోరారు. అదే విధంగా డిఎస్‌వో వెంకటేశ్వర్లు, డిఎం నాగేశ్వరరావులు మండలంలో హరికృష్ణ రైస్ మిల్లును పరిశీలించారు. అక్కడ లోడ్ అవుతున్న సిఎంఆర్ బియ్యం నాణ్యతను పరిశీలించారు. వారి వెంట జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి, తాలూకా ఉపాధ్యక్షుడు చేకూరు సూర్యనారాయణ, కార్యదర్శి బాలకృష్ణ, మిల్లర్లు పేరయ్య, ప్రసాద్, సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిలకరాజు శ్రీను మృతి బాధాకరం

దేవరకొండ,13జులై,ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ ,ఓబిసి మోర్చా దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ చిలకరాజు శ్రీను గుండెపోటుతో అకాల మృతి చెందడం బాధాకరం అని భారతీయ జనతాపార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి అన్నారు.గురువారం పట్టణంలోని ఆయన నివాసంలో శ్రీను మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చిలకరాజు శ్రీను మృతికి భారతీయ జనతాపార్టీ జిల్లా తరుపున ప్రగాఢ సాను భూతి తెలియజేస్తూ ,వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనో ధైర్యాన్ని కల్పించాలని కోరుకుంటున్నామన్నారు. ఆయన వెంట పార్ల మెంటు కన్వీనర్ బండారు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, కళ్యాణ్ నాయక్, భవాని ప్రసాద్, అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, అంకూరి నరసింహ, గుండాల అంజయ్య, రెడ్డి శంకర్, జల్దా భాస్కర్, చండీశ్వర్ తదితరులు ఉన్నారు.

# నిరుపేద కుటుంబాలకు లక్షా 60 వేల ఆర్థిక సహాయం

తిరుమలగిరి సాగర్, జూలై 13, ప్రభాతవార్త:



తిరుమలగిరి సాగర్ మండలంలోని అల్వాల, శ్రీరాంపల్లి, కీచ్యాతండా, గరికెనెట్‌తండా, దొర్కలబావితండా, జువ్విచెట్టుతండా గ్రామాల్లోని నిరుపేదలకు 32 మంది నిరుపేద కుటుంబాలకు బుసిరెడ్డి పౌండేషన్ ఆధ్వర్యంలో లక్షా 60 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. గురువారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో వారి ఇంటి వద్దకు వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పౌండేషన్ చైర్మన్ రంగారెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు ఈ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మునుముందు కూడా పౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండలం వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లు శంకర్‌నాయక్, స్వామి, బిచ్చానాయక్, నెల్లికల్ సర్పంచ్ పమ్మి జనార్ధన్‌రెడ్డి, జ్యోతి, రామకృష్ణ, ప్రదీప్‌రెడ్డి, రాంరెడ్డి, ప్రసాద్, భాస్కర్‌రెడ్డి, అఖిల్, సురేష్, లక్ష్మారెడ్డి, లింగయ్య, మహేష్ తదితరులు ఉన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కనగల్, జూలై 13 ప్రభాతవార్త

అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రేగట్టె గ్రామం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్‌తో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు పక్కా సమాచారంతో సిబ్బందితో వెళ్లి రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మర్రిగూడ, జూలై 13 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మ ర్రిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. గత రెండు రోజుల క్రితం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నుండి మర్రిగూడకు వస్తున్న క్రమంలో ఈద శ్రీను(45) రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. తీవ్ర గాయాలపాలు కావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో స్పందించిన పోలీసులు క్షతగాత్రుడిని మాల్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అంతదించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. సదరు విషయాన్ని మృతుని సోదరుడు కాశీ మర్రిగూడ పోలీసులకు అందజేశారు.

## వినూత్న రీతిలో పంచాయతీ కార్మికుల నిరసనలు

*కట్టంగూర్, జూలై 13 (ప్రభాతవార్త)*

అపరిష్కృతంగావున్న తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న ఆందోళన గురువారం నాటికి ఎనిమిదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఎదుట చేస్తున్న పంచాయతీ కార్మికులు కళ్లకు గంతలు కట్టుకొని వినూత్నంగా నిరసన చేపట్టారు. ఈసందర్భంగా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్యను కోరగా ఆయన పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు చిత్తలూరి జానకి రాములు, కాసర్ల స్వప్న, కానుగు వెంకన్న, కావుగంటి శ్రీనివాస్, ఏకుల యాదమ్మ, పెద్దఎత్తున మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## డిండిలో బిఆర్ఎస్ శ్రేణుల ఆందోళన

*డిండి, జూలై 13 (ప్రభాతవార్త)*



డిండి మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద బిఆర ఎస్‌పార్టీ శ్రేణులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కార్యక్రమంలో మండల రైతుబంధు అధ్యక్షులు రాజనేని వెంకటేశ్వరరావు, స్థానిక సర్పంచి మేకల సాయమ్మ కాశన్న, ఎంపిటిసి బుషిపాక వెంకటయ్య, టిఆర్ఎస్ నాయకులు పేర్వాల జంగారెడ్డి, మేకల కాశన్న, గిరమోని శ్రీను, బాధమోని శ్రీనివాస్‌గౌడ్, గుర్రం రాములు, తండు చంద్రయ్య, తండు శ్రీను మహిళా వార్డు మెంబర్లు ప్రమీల, బాలయ్య, అబీబ్, జయవర్ధన్, నరేష్, జైపాల్‌నాయక్, శ్రీశైలం జంతుక రేణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రి మంజూరు పట్ల హర్షం

*కోదాడ టౌన్, జూలై 13 (ప్రభాతవార్త)*




పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ నిరంతర ం కృషి చేస్తున్నారని బిఆర్ఎస్‌కెవి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయీం అన్నారు. ఇటీవల కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని ముఖ్యమంత్రి కెసిఆర్‌చే 100 పడకల ఆసుపత్రిగా మంజూరు చేయించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను శాలువా, పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు దొంగరి శ్రీనివాస్, షేక్ అబ్బు, ముస్తఫా, సద్దామ్ తదితరులు పాల్గొన్నారు.

## 9800 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటల సాగు

*నడిగూడెం, జూలై 13 (ప్రభాతవార్త)*

ఈ ఏడాది జిల్లాలో 9800 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేయనున్నట్లు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బి. శ్రీధర్ తెలిపారు. స్థానికంగా గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే 1700 ఎకరాల్లో సాగు ప్రారంభించినట్లు, 450 ఎకరాల్లో మొక్కలు నాటడం పూర్తి అయిందన్నారు. గత సంవత్సరం 1760 ఎకరాల్లో పామాయిల్ తోటలు సాగు చేయగా ఈ ఏడాది పెరిగిందన్నారు. మొదటి విడతగా మొక్కలను ఉచితంగా అందజేస్తామన్నారు. ఆ తరువాత సంవత్సరానికి రూ. 4200 చొప్పున నాలుగు సంవత్సరాలు నిర్వహణ నిమిత్తం అందజేయనున్నట్లు తెలిపారు. తోటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తూ చైతన్యపరుస్తున్నట్లు తెలిపారు.

## నేత్రపర్వంగా శ్రీలక్ష్మీనారాయణ మహాయజ్ఞం

*కట్టంగూర్, జూలై 13 (ప్రభాతవార్త)*

లోక కళ్యాణార్థం ఉమ్మడి జిల్లాలోనే ఏకైక శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన మండల కేంద్రమైన కట్టంగూర్‌లో గల పురాతన శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి ఆలయంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామివారి మహా యజ్ఞాన్ని నేత్రపర్వంగా నిర్వ హించారు. లోకకళ్యాణం కోసం ప్రతి ఏకాదశి పర్వదినం రోజున ఏడాదిపాటు యజ్ఞం నిర్వహించాలని తొలి ఏకాదశి రోజున మహాయజ్ఞానికి అంకురార్పణ చేసిన విషయం విదితమే. అందులో భాగంగా గురువారం ద్వితీయ శ్రీలక్ష్మీనారాయణ స్వామి మహా యజ్ఞాన్ని భక్త జనుల నామస్మరణల మధ్య వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ శశిరేఖా దంపతుల మంత్రోచ్చారని మూలవిరాట్లకు, ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయంలో యజ్ఞం ముగిసిన వెంటనే వరుణ దేవుడు కరుణించి వర్షం కురియడంతో భక్తులు పారవశ్యం చెందారు. ఈపూజా కార్యక్రమంలో మీలా వేణుమాధవ్ పావని, ఇల్లందుల రామ్మూర్తి సంధ్య దంపతులతోపాటు బండారు అరుణ్, రెడ్డిపల్లి సైదులు, ఈపూరి రవీందర్, కావుగంటి కిషన్‌రావు, బండారు నాగమ్మ, కడవేరు కృష్ణవేణి, పోగుల పూలమ్మ, కొత్త శోభ, పిల్లలమర్రి భవాని, ఈపూరి రమ్య, గుండు స్వరూప, కోమటి సుశీల, కావుగంటి రాజ్యం, ఇల్లెందుల స్వరాజ్యం, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమాకు ధరఖాస్తులు చేసుకోవాలి

*నడిగూడెం, జూలై 13 (ప్రభాతవార్త)*

జిల్లాలో రైతులు రైతు భీమా కింద ఆగస్టు 5 లోపు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామారావునాయక్ తెలిపారు. గురువారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 18-59 సంవత్సరాల్లోపు వయస్సు కలిగిన రైతులు ధరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు. ఈ ఏడాది వానాకాలం సీజన్‌లో జిల్లాలో 4.50 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 4,344 ఎకరాల్లో సాగు చేసినట్లు తెలిపారు. వేరుశెనగ 122 ఎకరాల్లో, కంది 436 ఎకరాల్లో సాగు చేశామన్నారు. ఎరువులు, విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. 37 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లాలో అందు బాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కార్మిక, ఈ శ్రామిక్ కార్డులపై అవగాహన

*నడిగూడెం, జూలై 13 (ప్రభాతవార్త)*



మండలంలోని రత్నవరం గ్రామంలో లేబర్ కార్డు, ఈ శ్రామిక్ కార్డుపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రామిక్ కార్డు ద్వారా ప్రమాద భీమా రూ. 2 లక్షల వరకు ఉంటుందని, పాక్షిక వికలాంగులు అయితే లక్ష రూపాయల భీమా వర్తిస్తుందని తెలిపారు. ఇద్దరు ఆడపిల్లలు ఉంటే ఒక్కొక్కరి వివాహానికి రూ. 30 వేల చొప్పున అందజేస్తారన్నారు. సహజ మరణానికి రూ. 1.30 లక్షలు, ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ. 6 లక్షలు, భీమా కింద అందజేస్తారని సిఎస్‌సి సెంటర్ విఎల్ఇ మేకల నాగరాజు తెలిపారు. గ్రామంలో లేబర్ ట్రైనింగ్ ఇస్తున్నందున ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మొక్కా శ్రీనివాస్, శోభా రాణి, అరుణ, గోపి, పిచ్చయ్య, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ

*మునగాల, జూలై 13 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ కుమారుడు పార్థీవ్ చౌదరి పుట్టిన రోజు సందర్భంగా గురువారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యా ర్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పలకలు, పెన్నులు పంపిణీ చేశారు. ముందుగా విద్యార్థుల మధ్యలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సామాజిక సేవా భావాన్ని కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో చదివే విద్యార్థులకు అవసరమయ్యే నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగులు తదితరాలు అందించి వారికి తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఉపసర్పంచ్ అల్లి పద్మ చిన్న రామయ్య, ఎస్ఎంసి చైర్మన్ అల్లి వీరబాబు, ప్రధానోపాధ్యాయుడు వెంకటాచారి, గ్రామ పెద్దలు అల్లి చిన్నరామయ్య, చెరువుపల్లి లింగయ్య, పిచ్చయ్య, హిమామ్ సాహెబ్, సరోజన తదితరులు పాల్గొన్నారు.




## సహజ ప్రసవాలు ఆరోగ్యదాయకం

*కోదాడ రూరల్, జూలై 13 (ప్రభాతవార్త)*



సహజ ప్రసవాలు ఆరోగ్యదాయకమని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. నడిగూడెం మండలం వల్లాపురం గ్రామానికి చెందిన వట్టికూటి మానస పురిటి నొప్పులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడంతో పరీక్షించిన వైద్యురాలు మంగళ వారం రాత్రి కాన్పు నిర్వహించారు. మొదటి కాను ్పలో ఆమె పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. బిడ్డకు అప్పటికప్పుడు టీకాలు వేసి తల్లికి కెసిఆర్ కిట్‌ను అందజేశారు. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారని, సాధారణ కాన్పు వల్ల ఎన్నో లాభాలు ఉంటాయని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్‌నర్సు రత్నమేరీ, ఆరోగ్య కార్యకర్తలు మంజుల, శ్రీదేవి, రమాదేవి, ఆశా కార్యకర్తలు సుశీల, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల భిక్షాటన

*కోదాడ రూరల్, జూలై 13 (ప్రభాతవార్త)*




తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయితీ కార్మికులు, సిబ్బంది చేపట్టిన సమ్మె బుధవారం 8వ రోజుకు చేరింది. బుధవారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో గ్రామపంచాయితీ కార్మికులు, సిబ్బంది భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రధాన వీధులు, దుకాణాలల్లో తిరుగుతూ భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపి భిక్షాటనకు తన సహకారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## బివిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

*కోదాడ రూరల్, జూలై 13 (ప్రభాతవార్త)*



బివిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బుర్రా సుధారాణి పుల్లారెడ్డి సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వాయిల సింగవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయుడు చలసాని శేఖర్, పిఎసిఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వె ంపటి వెంకటేశ్వరరావు, బుర్రా చిన్న వెంకన్న, కొల్లు సుబ్బారావు, మట్టపల్లి పుల్లయ్యగౌడ్, లకారం సర్పంచ్ భూపతి, ఎస్ఎంసి చైర్మన్ ఫౌండేషన్ సభ్యులు బుర్రా రాఘవరెడ్డి, నరసింహారెడ్డి, గోవిందరెడ్డి, బస్విరెడ్డి, ప్రమోద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి

చింతపల్లి,13జులై,(ప్రభాతవార్త): చింతపల్లి మండల తీదేడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం వెంకటంపేట ఎక్సరోడ్డు వద్ద గల సబ్‌స్టేషన్ ముందు పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి హాజరై రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని రైతులకు వ్యవసాయానికి 24గంటల కరెంటు వద్దు ఎకరానికి 3గంటల చొప్పున సరిపోతుందని రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని,( రైతులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డతరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ దూరదృష్టితో రైతులకు వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్ ,రైతుబంధు, రైతుబీమా ఇచ్చి వ్యవసాయాన్ని పండగలా మార్చు తుంటే ప్రతిపక్షాలు ఓర్వలేక వ్యవసాయానికి 3గంటల కరెంటు సరిపోతుందని చెప్పిన రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రైతుబంధు అధ్యక్షులు ఉజ్జయిని విద్యాసాగర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ,ఎస్టీసెల్ అధ్యక్షుడు రమావత్ కొండల్ నాయక్, రైతు విభాగం అధ్యక్షులు మ(రు రామారావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదిరాల కృష్ణయ్య, మైనార్టీ అధ్యక్షులు చాంద్‌పాషా, పిఏసిఎస్ డైరెక్టర్ తిరుమణి పాపయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాటకొండ నరేంద్ర ప్రసాద్, చందర్‌నాయక్, రమావత్ మాంత్యనాయక్, ఉలుపాల పురుషోత్తం రెడ్డి, కాయితి బుచ్చిరెడ్డి, సిమర్ల శ్రీను,వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.



## నాటు సారాయి కేంద్రాలపై ఎక్సైజ్ అధికారుల మెరుపు దాడులు

సంస్థాన్‌నారాయణపురం, జూలై 13 (ప్రభాతవార్త)



నాటు సారాయి తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ నాగలత హెచ్చరించారు. నారాయణపురం మండలంలోని కడపగండి తండా, పొర్లగడ్డతండా, డాకు తండా, వాచ్యాతండాల్లో నాటు సారాయి తయారీ కేంద్రాలపై గురువారం సిఐ నాగలత ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 200 లీటర్ల బెల్లం పానకం, 100 కిలోల బెల్లం నిలువలను ధ్వంసం చేశారు. నలుగురు తయారీ దారులను తహశీల్దార్ ముందు బైండోవర్ చేశారు. మండల వ్యాప్తంగా దండోరా వేయించామని, ఇక నుంచి నాటు సారాయి తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



## బెదిరింపులతో ఉద్యమాన్ని ఆపలేరు

....నూనె వెంకటేశ్వర్లు

చింతపల్లి,13జులై,(ప్రభాతవార్త): తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించాలని డిమాండ్ చేస్తూ ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మె గురువారం నాటికి 9వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయితి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చింతపల్లి మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ముందు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు.సమ్మెకు ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు నూనె వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో గ్రామ పంచాయితీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం8వ రోజు సమ్మెలో భాగంగా కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు.గ్రామ పంచాయితి కార్మికులు రాష్ట్రంలో 30వేలకు పైగా ఉన్నారని, చాలీచాలని వేతనాలతో వారి కుటుంబాలు రోడ్డుపాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బెదిరింపులతో ఉద్యమాలు ఆపలేరని కనీస వేతనం 26వేల సాధనకోసం ఎన్ని పోరాటాలకైనా సిద్ధమవుతామని అన్నారు.కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు మాడుగుల సైదులు, తుప్పరి యాదయ్య, లింగమ్మ, నర్సమ్మ, మంజుల యాదమ్మ, వెంకటమ్మ, అంజయ్య, కృష్ణ, కలమ్మ, బ్రహ్మయ్య, అబ్బయ్య, భారతమ్మ,తదితరులు పాల్గొన్నారు.



## సబ్‌స్టేషన్ ముందు బిఆర్ఎస్ నాయకుల ధర్నా

అడ్డగూడూరు 13 (ప్రభాతవార్త)



టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే 24 గంటల ఉచిత కరెంట్ పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ చౌరస్తా నుండి బైక్ ర్యాలీ నిర్వహించి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ముందు రైతులతో కలిసి ధర్నా నిర్వహించి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అంజయ్య, జడ్పిటిసి జ్యోతి అయోధ్య, సింగిల్ విండో చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు త్రివేణి, మోహన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మహేంద్రనాథ్, సత్యంగౌడ్, దేవగిరి, వెంకన్న, విద్యాసాగర్, పరమేష్, బాబు మహాజన్, కృష్ణారెడ్డి, సోమరాములు, మహేందర్, నవీన్, వివిధ గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నార్నె ఎస్టేట్స్ భూములపై సమగ్ర విచారణ జరపాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

బీబీనగర్, జూలై 13 (ప్రభాతవార్త)



బీబీనగర్ మండల కేంద్రంలోని నార్నె ఎస్టేట్స్ భూమిలో పట్టా భూమి ఎంతో, ప్రభుత్వ భూములు ఎంతో సమగ్ర విచారణ జరిపి లెక్క తేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక గోకుల్ నగర్ కాలనీలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నార్నె ఎస్టేట్స్ వెంచర్ వల్ల బీబీనగర్ అభివృద్ధి మొత్తం కుంటు పడిందన్నారు. విద్యా పరంగా, పారిశ్రామిక పరంగా, షాపింగ్ మాల ( పరంగా అభివృద్ధి చెందకుండా వేలాది ఎకరాలను పోగు చేసుకుని దాన్ని ఏమాత్రం డెవలప్ చేయకుండా ఏళ్ల తరబడి ఆ భూములను పడావు పెట్టడం మంచిది కాదన్నారు. రియల్ ఎస్టేట్ పేరుతో వ్యాపారం చేసి వెంచర్ల చేసి పడవా పెడుతూ చుట్టూ కడీలు నాటుతూ ఫినిషింగ్ వేసి అందులో ఎలాంటి పంటలు పండించకుంఠ కృత్రిమ ఆహార ధాన్యాల కొరతను కూడా సృష్టిస్తున్నారన్నారు. ఈ భూములపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ, పట్టా భుములు ఎన్ని ఉన్నాయన్నా విషయం బయటపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, మండల కార్యదర్శి వర్గ సభ్యులు గాడి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు ఎల్లంల సత్యనారాయణ, ఎస్‌డి.ఉమర్, బాలబోయిన జంగయ్య తదితరులున్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన

బీబీనగర్, జూలై 13 (ప్రభాతవార్త)



బీబీనగర్ మండలం పెద్దపలుగుతండా గ్రామ పంచాయతీలోని పెద్దపలుగుతండా, చిన్నపలుగు తండా, బొద్యా తండా ఆవాసాల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హెచ్ఎండిఎ, ఎస్‌డిఎఫ్ నిధుల నుంచి మంజూరు చేసిన నిధులతో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజ్ కాలువల నిర్మాణ పనులను గురువారం ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు బిచ్యాలు నాయక్, ఉప సర్పంచు దస్రు నాయక్, బిఆర్ఎస్ నాయకులు రమేష్ నాయక్, దేవేందర్ నాయక్, బిచ్యా నాయక్ తదితరులున్నారు.

## బలహీన వర్గాల అభ్యున్నతే ఆరాధ్య ఫౌండేషన్ ధ్యేయం

పొర్ల నాగరాజు

నాగారం 13 (ప్రభాతవార్త)

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ఆరాధ్య ఫౌండేషన్ ధ్యేయమని ఆరాధ్య ఫౌండేషన్ మండల ఇన్‌చార్జి పొర్ల నాగరాజు గురువారం పత్రిక ప్రకటనలో వెల్లడించారు. ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని అదే ప్రేరణతో సమాజానికి ముఖ్యంగా తుంగతుర్తి నియోజకవర్గంలో గల పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయడం కోసం మాత్రమే ఫౌండేషన్ స్థాపించడం జరిగిందని అన్నారు. ఏలాంటి రాజకీయ పార్టీలు కాని, వ్యక్తులు కాని తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 9 మండలాల ఆరాధ్య ఫౌండేషన్ మండల కమిటీ ప్రమేయం లేకుండా చైర్మెన్ ఫోటో, ఆరాధ్య ఫౌండేషన్ లోగో కాని ఏలాంటి సామాజిక మాధ్యమాల్లో వేసుకోవద్దని తెలిపారు.

## వాతావరణంకు అనుగుణంగా పంటలు సాగు చేయాలి : జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి అనురాధ

సంస్థాన్‌నారాయణపురం, జూలై 13 (ప్రభాతవార్త)



వాతావరణంకు అనుగునంగా పంటల సాగు చేసి ఆర్థికాభివృద్ధి చెందాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి అనురాధ అన్నారు. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా గురువారం మండలంలోని సర్వేల్, లింగవారిగూడెం గ్రామాల్లో పర్యటించారు. పంటల సాగు చేస్తున్న తీరును పరిశీలించి రైతులకు వ్యవసాయ సాగుపై మెలుకువలను వివరించారు. అదే విధంగా మండలంలోని ఎరువుల షాపుల డీలర్ల వద్ద నిల్వలు, విక్రయాలు తదితరాలను పరిశీలించారు. ఈ కార ్యక్రమంలో సర్పంచు కట్టెల సురేష్, ఎంఎఓ ఉమారాణి, ఎఇఓలు రవితేజ, విఆర్ఎ వెంకన్న తదితరులున్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## : తండు సైదులు గౌడ్



*తిప్పర్తి, జులై 13, ప్రభాతవార్త:* గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్క రించాలని అధికారుల వేధింపులు అరి కట్టాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కార్మికులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని మాజీ జెడ్పిటిసి చంద్రం ఫౌండేషన్ చైర్మన్ తండు సైదులు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తిప్పర్తిలో ఎంపిడివో ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 8ద రోజు సందర్భంగా సైదులుగౌడ్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వా నికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి వారి న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మెను అధికారులు గ్రామపంచాయతీ కార్మికులపై సర్పంచ్ కార్యదర్శులతోటి ఒత్తిడి తీసుకొచ్చి పని చేపిచ్చే విధంగా ప్రయత్నం చేస్తు న్నారు. ఆ ప్రయత్నాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులపై ఒత్తిడి చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన మా పార్టీ ఆధ్వర్యంలో చేస్తామని హెచ్చ రించారు. కార్మికులకు కేటగిరి వారిగా పనులు నిర్ణయించాలని ప్రమాద భీమా పిఎఎ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని వారంతపు సెలవు పండుగ సెలవులు అమలు చేయాలని సంవత్సరానికి మూడు జతల యూనిఫాం సరిపడా చెప్పులు సభ్యులు నూనెలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందో ళన చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఈకార్యక్రమంలో సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ నాయకులు బత్తుల సోమ రాజు, గుండెబోయిన సైదులు, ముది రాజ్ తండు సత్తయ్య, తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, నాయకులు పీల్లె పీరయ్య, వెంకటమ్మ, పద్మ, పి. చంద్రయ్య, నాగయన్య, పి. సైదులు, వెంకన్న, పరమేష్, మహేందర్, శ్రీనివాస్‌చారి, భిక్షం, యాదగిరి, నాగరాజు, అంజమ్మ, మైసయ్య, సత్తయ్య, శాంతాబాబు, శేషగిరిరావు, లచ్చయ్య, ఆనందం, పరశు రాములు, రాజు, నరేష్, ఇమామ్, మల్లయ్య, యాదమ్మ, బుజ్జమ్మ, ఖలీల్, సైదులు, నర్సింహా, రాములు, లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ పంచాయతీ సిబ్బంది కళ్లకు గంతలతో నిరసన


*గుర్రంపోడ్, జులై 13, ప్రభాతవార్త :*



గుర్రంపోడ్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ సిబ్బంది గురువారం నాటికి 8వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా కళ్లకు గంతలు కట్టుకొని నిరసనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం భాగంగా కార్మికులు పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని మరియు కార్మికుల జీతాలు 19వేల రూపాయల వరకు పెంచాలని చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి. సర్వయ్య, వి.కామేశ్వర్ ఉపాధ్యక్షులు, ఎన్. ఆంజనేయులు, పి.క్రాంతి కుమార్, నరేష్, యాదయ్య, గిరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ ఏర్పాట్ల పనులు ప్రారంభం

### జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ జెడ్పిటిసి పాశం రామ్‌రెడ్డి



*తిప్పర్తి, జులై 13, ప్రభాతవార్త:* తిప్పర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ పార్క్ చౌరస్తాను సుందరీకరణ పనులు ప్రారంభిస్తున్నట్లు నల్లగొండ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ జెడ్పిటిసి పాశం రామ్‌రెడ్డి తెలిపారు. గురువారం అంబేద్కర్ విగ్రహానికి కాంక్రీట్‌తో మెట్లు, అలాగే అంబేద్కర్ విగ్రహానికి సుందరీకరణతో పాటు, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాట్లు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి పాశంరామ్‌రెడ్డి మాట్లాడుతూ తిప్పర్తి మండల కేంద్రంలో శాసన సభ్యులు భూపాల్‌రెడ్డి నిధులు, నా నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయితీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి సర్పంచ్ రొట్టెల రమేష్, మాజీ సర్పంచ్ గుండా సత్యనారాయణ, జాకటీ మోష, మాజీ ఎంపిటిసి కిన్నెర అంజి, నలపరాజు శ్రీనివాస్, ఉయ్యాల నాగరాజు, గుండెబోయిన రామచంద్రు, గుండెబోయిన సైదులు, మర్రిగూడెం సర్పంచ్ పోకల సతీష్, జాకటీ బాలరాజు, చిలుక శ్రీనివాస్‌రెడ్డి, లవిశెట్టి రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ దేవాలయంలో ప్రారంభమైన పూజా కార్యక్రమాలు


*నాగార్జునసాగర్, జులై 13, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని పోచమ్మ దేవాయంలో గురువారము బలిగంప పూజా కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సాగర్ ట్రైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగయ్య మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి బలిగంప కార్యక్రమం నిర్వహించి నట్టు తెలిపారు. అనంతరం భక్తులు బోనాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, సాయిలు, చిన్నయ్య, దీకొండ వేణు, రాజా, సత్తులు, నరసింహ, పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*మాడ్గులపల్లి, జులై 13 ప్రభాతవార్త*



గత ఏడు రోజులుగా తమ సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా రిలే నిరవధిక సమ్మెచేస్తున్న గ్రామపంచాయితీ కార్మికులను ప్రభుత్వం పట్టించుకోవకపోవడం శోచనీయమని బిజెపి రాష్ట్ర నాయకులు డా.పల్నాటి వెంకటరెడ్డి అన్నారు. గురువారం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయితీ కార్మికుల ఏడవ రోజు సమ్మెకు బిజెపి రాష్ట్ర నాయకులు డా.పల్నాటి వెంకటరెడ్డి సంఘీభావం ప్రక టించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉన్న మాడ్గులపల్లి మండలంలోని 28గ్రామ పంచాయితీలలో పనిచేసే కార్మికులు, సిబ్బంది 60మందికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సురక్ష యోజన పథకంలో చేర్పించి ఒక సంవత్సరానికి అవసరమైన ప్రీమియాన్ని చెల్లించి ప్రతి కార్మికునికి రెండు లక్షల ప్రమాద బీమాను చేయిస్తానన్నారు. గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించి 8గంటల పని దినాన్ని అమలుచేసి కనీస వేతనం రూ.19వేలు చెల్లించాలని కోరారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత ప్రధాని నరేంద్రమోడీ గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించి కాళ్లు కడిగారని గుర్తు చేశారు. అలాంటి కార్మికుల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు పల్నాటి రాంరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకన్నతోపాటు గ్రామపంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## నర్సయ్యకు నివాళులర్పించిన దైద రవీందర్

*నకిరేకల్, జులై 13 ప్రభాతవార్త :*



నకిరేకల్ మున్సిపాలిటిలోని పటేల్ నగర్‌కు చెందిన దేవరశెట్టి మధుసూదన్‌రెడ్డి తండ్రి దేవరశెట్టి నర్సయ్య సంవత్సరికం కార్యక్రమంలో కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పాల్గొని నివాళులర్పించారు. ఆయన వెంట వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య, గార్లపాటి రవీందర్‌రెడ్డి, యూసుఫ్, సతీష్ తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**నకిరేకల్, జూలై 13 ప్రభాతవార్త :** వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన నక్క సురేష్ రోడ్డు ప్రమాదంలో తలకు గాయాలై కోమాలో ఉండడంతో నల్లగొండలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను గురువారం లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాదిత కుటుంబీకులను పరామర్శించి రూ.15వేలు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర సురేష్, సంకోజు సతీష్, గుండ్ల సైదులు తెలిపారు. ఫౌండేషన్ ఆధ్యాంలో ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయం చేస్తున్నట్లు తెలిపారు.



## 27బస్తాల రేషన్ బియ్యం సీజ్, కేసు నమోదు

*మాడ్గులపల్లి, జులై 13 ప్రభాతవార్త*



మాడ్గులపల్లి మండలం కన్నెకల్ గ్రామానికి చెందిన గంటికంప మహేష్ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 27బస్తాల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ కైగూరి నరేష్ తెలిపారు. విశ్వసనీయసమాచారం మేరకు గురువారం ఉదయం గంటికంప మహేష్ ఇంటిని తనిఖీ చేయగా 27బస్తాల్లో నిల్వ ఉంచిన 13క్వింటాల 50కిలోల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని విచారించగా చుట్టుపక్కల గ్రామాలలో రేషన్‌కార్డుదారుల నుంచి తక్కువధరకు కొనుగోలు చేసి ఎక్కువధరకు విక్రయించేందుకు నిల్వచేసినట్లు తెలపడం జరిగిందన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# చంద్రబాబు నాయుడు ఆలోచనలను అమలు చేస్తున్న రేవంత్‌రెడ్డి

తిరుమలగిరి 13 (ప్రభాతవార్త)

రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చంద్రబాబు నాయుడు ఆలోచన విధానాలను అమలు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంకే పల్లి రఘునందన్‌రెడ్డి అన్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పాత గ్రామం నుండి సబ్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం 24 గంటల ఉచిత కరెంట్ అంద జేస్తుంటే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి హోదాలో చంద్రబాబు నాయుడు ఆలోచనలను రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నాడని అన్నారు. రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న రేవంత్‌రెడ్డి ఉచిత కరెంట్ పేదలకు అవసరం లేదని అంటున్నారని అన్నారు. రైతులకు రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమా పణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ చౌరస్తాలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, సరిత, బత్తుల శ్రీనివాస్, ప్రియలత, శ్రీలత, నాయకులు నరోత్తంరెడ్డి,




సందీప్ నేత, కందుకూరి ప్రవీణ్, కందుకూరి బాబు, నాని శ్రీనివాస్, గిల కత్తుల రాములుగౌడ్, శాగంటి రాములు, కుదురుపాక రాములు, షకీల్, వెంకట రెడ్డి, దానయ్య, గణేష్, కిషోర్‌రెడ్డి, జగన్, కందుకూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల నివారణపై అవగాహన

తిరుమలగిరి 13 (ప్రభాతవార్త)

ఈ నెల 20న నిర్వహించే జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమంను విజయవంతం చేయాలని డాక్టర్ మల్లెల వందన అన్నారు. గురు వారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు, అంగనివాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల పిల్లలలో నులి పురుగుల నివారణ కోసం 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర, 2 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలు అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో అంగనివాడీ కేంద్రాల్లో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు



కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బిచ్చునాయక్, ఎంఈఓ శాంతయ్య, సూపర్‌వైజర్ స్వరూపకుమారి, ఖైరునీష బేగం, పల్లె దవాఖానా డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగనివాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంట నమోదు చేసుకోవాలి

### ...వ్యవసాయ అధికారి సుచరిత

చింతపల్లి,13జూలై,(ప్రభాతవార్త):

రైతులందరూ విధిగా సర్వే నెంబర్ వారిగా పంటలు నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సుచరిత అన్నారు. చింతపల్లి మండలం వింజమూరు రెవెన్యూ పరిధిలో గురువారం జిల్లా వ్యవసాయ అధి కారి సుచరిత పంటల పరిశీలన చేసి ప్రతిఒక్క రైతు ఖరీఫ్ సీజన్‌లో సాగు చేస్తున్న పంటలను గ్రామ వ్యవసాయ శాఖ సంచాలకుల చేత ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. దీనివల్ల పంట నష్ట పరిహారం, రాయితీలు, జీరో వడ్డీ పథకం రుణాలు, ధాన్యం కొనుగోలుకు మార్గం సుగమం అవుతుందని అన్నారు. రైతులు తమ ఆధార్ కార్డు, పొలం పాస్‌బుక్కు, లేదా వన్‌బి, లేదా కౌలు రైతు కార్డులు, మొబైల్ నెంబర్‌తో తమ సమీప రైతు భరోసా సెంటర్‌లో సంప్రదించాలని కోరారు. అనంతరం వింజమూరు గేట్ వద్ద గల ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి వారికి ప్రభుత్వం



సూచించిన ధరలకే ఎరువులను అమ్మాలని, రికార్డులు సక్రమంగా నిర్వ హించాలని, నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఏడిఏ వీరప్ప, చింతపల్లి మండల వ్యవసాయ అధికారి కె.రామలింగేశ్వరరావు, చింతపల్లి, వింజ మూరు, మల్లారెడ్డిపల్లి, గోడకొండ క్లస్టర్ ఏఈఓలు ,రైతులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఉధృతం చేస్తాం

(త్రిపురారం,13జులై,(ప్రభాతవార్త):

తమ న్యాయమైన డిమాండ్ల సాధనకొరకు గత 9రోజులుగా ప్రజాస్వామ్య బద్దంగా ,శాంతియుతంగా, వివిధ పద్దతుల్లో నిరసన వ్యక్తం చేస్తున్నప్ప టికీ



ప్రభుత్వంలో ఎలాంటి స్పందనలేదని, సమస్యలు పరిష్క రించకుటే సమ్మెను ఉధృతం చేస్తామని గ్రామ పంచాయితీ కార్మికుల జిల్లా అధ్యక్షుడు పోలే సాంబయ్య అన్నారు. గ్రామ పంచాయితి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ జెఏసి పిలుపుమేరకు చేపట్టిన సమ్మెలో భాగంగా గురువారం కార్మి కులు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతన చట్టాన్ని అనుసరించి పనికి తగ్గ వేతనం అందించాలని, మల్టీపర్పస్ విధానంతో తాము తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు దేవోజు సురేష్,గౌరవాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, శీను,ముత్తమ్మ, మేకల సైదులు, హుస్సేనమ్మ, ఆదినారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, వెంకన్న, పెంటయ్య, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ కనుమరుగవటం ఖాయం

త్రిపురారం,13జులై,(ప్రభాతవార్త):

ప్రజా రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ రాబోయే ఎన్నికల్లో కనుమరుగవడం ఖాయం అని నిడమనూరు ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు. ఉచిత విద్యుత్‌పై పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు నరేందర్, పామోజు వెంకటాచారిలతో కలిసి ఆయన మాట్లాడుతూ రైతు ప్రభుత్వంగా రైతులకు 24గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వంపై అమెరికాలో ఆయన చేసిన వ్యాఖ్యలు యావత్ రాష్ట్ర ప్రజలు ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్, సర్పంచ్ కలగాని శ్రవణ్, నాయకులు రామచంద్రయ్య, జానయ్య, మడుపు వెంకటేశ్వర్లు, రాయినబోయిన వెంకన్న, నాగయనయ, శ్రీనివాస్, బైరం కృష్ణ, శీలం వెంకటేశ్వర్లు, చందు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## ఫ్లెక్సీలు తొలగించాలని ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు

తిరుమలగిరి 13 (ప్రభాతవార్త



తిరుమలగిరి క్రాస్‌రోడ్డు వద్ద బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని బిజెపి నాయకులు మున్సిపాలిటీ కమిషనర్ దండు శ్రీనుకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వై.దీనదయాళ్ మాట్లాడుతూ అధికారులు ఉద్దేశపూర్వకంగా ఫ్లెక్సీలు తొలగించడం లేదని ఆరోపించారు. క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వల్ల ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొండ సోమయ్య, వెంకటరెడ్డి, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా, (ప్రభాతవార్త. జూలై 13:



హాలియా మున్సిపాలిటీ 6వ వార్డుకు చెందిన కొక్కు నర్సింహా దశదిన కర్మలో సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ గురువారం పాల్గొన్నారు. ఈసంద ర్భంగా నర్సింహా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, పాక్స్ చైర్మన్ గుంటుక వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, చెరుపల్లి ముత్యాలు, రవి నాయక్, గజ్జల లింగారెడ్డి, షేక్ అబ్బాస్, పాదిల శ్రీను, గోపిశెట్టి సైదులు, పిట్టల శంకరన, మధు, శీలం వెంకటయ్య, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

హాలియా, (ప్రభాతవార్త. జూలై 13:



అనుముల మండలం కొరివేనిగూడెం గ్రామానికి చెందిన 8 మంది బాధిత కుటుంబాలకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. అదే విధంగా గ్రామ సర్పంచ్ కోరిక మేరకు గ్రామ పంచాయతీ స్థల సేకరణకు 50వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. అనంతరం గ్రామస్థులు ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్) వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ కమలమ్మ, జయంత్‌రెడ్డి, ఫౌండేషన్ కోఆర్డినేటర్ లింగయ్య, ఎగ్జిక్యూటివ్ మహేష్, బాధిత కుటుంబాలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 15వ తేది నుండి బీసీలకు ఆర్థిక సహాయం అందజేయాలి

**రాష్ట్ర బిసి సంక్షేమం,**

**పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**




**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** ఈనెల 15వ తేది నుండి బీసీలకు ఆర్థిక సహాయం అందజేయాలని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. గురువారం నాడు బిసిలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం పై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కరీంనగర్ జిల్లా కేంద్రం నుండి మంత్రి పాల్గొనగా, హైద్రాబాద్ రాష్ట్ర సచివాలయం నుండి బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలోని బిసిలకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. బిసి కులవృత్తి, చేతి వృత్తిదారులకు 1లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేయుటకు లబ్దిదారులకు 1లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేయుటకు లబ్దిదారుల ఎంపిక తొలి విడత జాబితాపై కలెక్టర్లు, బిసి సంక్షేమ అదికారులను జిల్లాల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్నందుకు వీరి నుండి 119 నియోజకవర్గాల నుండి ప్రతీ నెల 50 మందికి చొప్పున లబ్దిదారులను ఎంపిక చేసి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. బిసి సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ ప్రభుత్వము బిసిలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించడానికి ప్రత్యేక దృష్టి సారించినందున జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సమన్వయంతో పనిచేయాలన్నారు. నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా కొన్ని నియోజకవర్గాల కేంద్రాలు ఏ జిల్లా పరిధిలోకి వస్తాయో ఆ నియోజకవర్గ ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని ఆర్థిక సహాయం పంపిణీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో మొత్తం 40810 దరఖాస్తులు ఆన్‌లైన్ నమోదు చేసుకున్నారని తెలిపారు. ఇందులో 11267 దరఖాస్తులు నియోజకవర్గాల వారిగా ఆర్థిక సహాయం అందజేయుటకు కమిటి నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా 2348 దరఖాస్తులు ఎంపిడివోల పరిధిలో పెండింగ్‌లో ఉన్నట్లు ఆయన వివరించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో బిసివెల్ఫేర్ ఆఫీసర్ ఖాజానిజాం అలీ ఆఫ్సర్ పాల్గొన్నారు.



# షీ టీమ్స్ పై అవగాహన సదస్సు



**సూర్యాపేట,జులై 13, ప్రభాతవార్త :** సూర్యాపేట జిల్లా ఎస్పీ శ్రీ యస్ రాజేంద్ర ప్రసాద్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు షీ టీమ్స్ ఇన్చార్జి సూర్యాపేట డిఎస్పి పరికే నాగభూషణం గారి ఆధ్వర్యంలో సూర్యాపేట షీ టీం ఎస్సై బాలు నాయక్ గారి సహకారంతో షీ టీమ్స్ ఏ ఎస్ ఐ పాండు నాయక్ గారు పట్టణంలోని బాల శ్రీనిధి కళాశాల లో షీ టీమ్స్, సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు మరియు పిల్లల భద్రత గురించి, పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోలీస్ కళాబృందం చేత షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ,100 డైల్ గురించి, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి,సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆట, పాటల ద్వారా కళాశాల విద్యార్థి విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట షీ టీం ఏ ఎస్ ఐ పాండు నాయక్ గారు, శ్రీనిధి కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి గారు,కరస్పాండెంట్ యాదవ రెడ్డి గారు, షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జాఫర్ గారు, హెడ్ కానిస్టేబుల్ యాల్లారెడ్డి గారు, మహిళ కానిస్టేబుల్ సాయి జ్యోతి గారు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, నాగార్జున,కృష్ణ విద్యార్థినిలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలోకి చేరిక : ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త. జూలై 13:** ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం హాలియా లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలగిరి(సాగర్) మండలం నేతాపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ప్రతి ఒక్క ఇంటికి అందుతున్నటువంటి అనేక రకాల సంక్షేమ పథఖాలు, అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, ఎంపీటీసీ సలహాదారులు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బిక్షనాయక్, సురభి రాంబాబు, జాల పాపయ్య, జంగాల లక్ష్మమ్మ, పెద్దబోయిన వెంకటేశ్వర్లు, శాంతిబాబు, నాగయ్య, గమయ్య, బొల్లేపల్లి వెంకటేశ్వర్లు, గురవయ్య, సైదులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రైతు ప్రభుత్వం అంటే బిఆర్ఎస్సే..

- కరెంటుపై కనీస అవగాహన లేని కాంగ్రెస్ నాయకులు
- వ్యవసాయానికి 3 గంటలు కరెంటు చాలనడం దుర్మార్గం
- రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై నిరసన
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**హుజూర్‌నగర్‌టౌన్ జూలై 13 ప్రభాతవార్త :** దేశంలోనే రైతు ప్రభుత్వం అంటే బిఆర్ఎస్ ప్రభుత్వమని ముఖ్యమ ంత్రి కెసిఆర్ సారధ్యంలో వ్యవసాయాన్ని దండగలా కాకుండా పండుగలా చేసుకుంటున్నారని ఎమె ్మల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం టిపిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డి ఉచిత కరెంటుపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు నిరసనకార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల ద్వారా కాంగ్రెస్ పార్టీ కపట విధానాలు బయటపడ్డాయన్నారు. కెసిఆర్ ప్రభుత్వమంటేనే రైతు ప్రభుత ్వమని, రైతు ప్రభుత్వమంటేనే దేశంలో కెసిఆర్ పేరు చెపుతున్నారన్నారు. మహారాష్ట్రలో రైతులు తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ పాలసీ, వాటిని అమలు చేస్తున్న తీరును చూసి ఆశ్చర్యపోతున్నారన్నారు. రేవంత్‌రెడ్డి అమెరికాలో చేసినటువంటి వ్యాఖ్యలు చూస్తుంటే వారికి కనీసం తెలంగాణ వ్యవసాయం, విస్తీర్ణం, నీటిపారుదల, విద్యుత్‌శక్తి వంటి వనరులపైన కనీస అవగాహన కూడా లేదని తెలుస్తుందన్నారు. గతంలో తెలుగుదేశం హయాంలో వ్యవసాయాన్ని కుంటుపడేశారని, ఇపుడు ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో వ్యవసాయాన్ని రైతులు పండగలా చేసుకునే విధంగా 24గంటలు ఉచిత కరెంట్ ఇస్తుంటే కాంగ్రెస్ నాయకులకు అవగాహన లేకుండా వ్యవసాయాన్ని 3 గంటలు చాలు అనటం వారి దుర్మార్గమైనటువంటి ఆలోచనలని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, వైస్ చైర్మన్ జకు ్కల నాగేశ్వరరావు, కౌన్సిలర్లు, అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మవద్దు

- రాజీనామా పత్రంతో ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్
- కోమటిరెడ్డి సవాల్‌కు ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ ప్రతి సవాల్
- రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**మునగాల, జూలై 13 ప్రభాతవార్త :** కాంగ్రెస్ నాయకుల మాటలను రైతులు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రైతుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రైతుల కోసం 10 గంటల విద్యుత్ ఇవ్వడం లేదని చేసిన సవాల్‌కు సై అంటూ రాజీనామా పత్రంతో ధర్నాలో పాల్గొన్నారు. కాగా ఎమ్మెల్యే ప్రతి సవాల్‌కు ఎంపి కోమటిరెడ్డి ఎదురుపడి నిలవలేక గైర్హాజరయ్యారని పలువురు పార్టీ నాయకులు విమర్శించారు. అనంతరం వందలాది మంది రైతులతో కలిసి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వానికి రైతుల నుండి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక కాంగ్రెస్ నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. అభివృద్ధి చెందిన దేశాలకు ధీటుగా తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. మండు వేసవిలో కూడా కోతలు లేకుండా ప్రజలకు, వినియోగదారులకు విద్యుత్ ఇచ్చిన ఘనత సీఎం కెసిఆర్‌దేనన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ అవాక్కులు చవాకులు పేలుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవవర్గ స్థాయిలో ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతు సమన్వయ సమితి నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భాషా పండిత్యాన్ని అవపోసిన పట్టిన ప్రజ్ఞాశాలి కొమర్రాజు





## మాతృభాషా పరిరక్షణకు పాటుపడాలి

## పరాయి భాషపై మోజు తగ్గాలి

### కొమర్రాజు శత వర్ధంతి సభలో మంత్రులు జగదీష్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి

**నడిగూడెం, జూలై 13 ప్రభాతవార్త :** భాషా పాండిత్యాన్ని అవపోసిన పట్టిన ప్రజ్ఞాశాలి. సాంస్కృతిక పునరుజ్జీవనానికి నిరంతరం కృషి చేసిన మహా మనిషి విజ్ఞాన చంద్రిక గ్రంధ మ ండలి, విజ్ఞాన చంద్రిక పరిషత్ సంస్థల నిర్మాణానికి విజ్ఞాన సర్వస్వ రచనకు నిరంతరం పాటుపడిన, విజ్ఞాన వీచికలను ప్రసరింపజేసిన దారి దీపం. జీవితంలో అనుక్షణం పరిశోధనే ప్రాణంగా భాషా చరిత్ర, సాహిత్యాలను తెలుగు జాతికి అందించిన తెలుగు వారిని ఆధునికం వైపు నడిపించిన మహనీయుడు కొమర్రాజు వెంకటలక్ష్మణరావు అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. నడిగూడెం కోటలో గురువారం కొమర్రాజు లక్ష్మణ్‌రావు శత వర్ధంతి సభను డక్కన్ ఆర్కియాలజి కల్చరల్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించగా వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. ముందుగా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా మంత్రులు జగదీష్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డిలు మాట్లాడుతూ భాషా పాండిత్యాన్ని అవపోసిన పట్టిన ప్రజ్ఞాశాలి కొమర్రాజు అని పేర్కొన్నారు. మాతృబాషా పరిరక్షణకు పాటుపడాలన్నారు. సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను ప్రతిబింబించేది మాతృభాష అన్నారు. పరాయి భాషపై మోజు తగ్గించుకోవాలన్నారు. భాషతోనే భావాన్ని వ్యక్తీకరించవచ్చన్నారు. మాతృభాష దురభిమానం కాకూడదన్నారు. అమ్మ భాష మీద ప్రేమ ఉండాలన్నారు. సృష్టిలో ప్రాణ జీవులకు అమ్మ ఎంత అవసరమో అవే ప్రాణులు జీవితంలో మనుగడ సాధించేందుకు భాష అంతటి అవసరమని గుర్తించాలన్నారు. మాతృభాషలు అంతరించిపోవడానికి సామ్రాజ్యవాదం, ప్రపంచీకరణ కారణమన్నారు. మాతృభాష పరిరక్షణకు ఉద్యమం చేయాల్సి వస్తుందని ఊహించలేదన్నారు. నిరాధరణకు గురవుతున్న మాతృభాష పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నైతిక నియమంగా పెట్టుకుని భాషా పరిరక్షణకు తోడ్పడాలన్నారు. భాషతోనే విజ్ఞాన సముపార్జన సాధ్యపడుతుందన్నారు. విజ్ఞానవంతులుగా తయారు కావడానికి భాష ఒక ఆయుధమన్నారు. ఆధునిక యుగంలో పటుత్వం, ప్రాధాన్యత తగ్గిపోతున్న మాతృభాషలపై ప్రేమను పెంచుకోవాలని, పలు రాష్ట్రాల్లో అమలవుతున్న భాషలను ఉదహరించారు. కొమర్రాజు నడయాడిన నడిగూడెం గడ్డ ఎంతో చరిత్ర కలిగి ఉందని గుర్తు చేశారు. మాతృభాషను బతికించుకున్నప్పుడే భాష గొప్పదనం, తియ్యదనం అర్ధమవుతుందన్నారు. జాతీయ జెండా రూపకల్పన నడిగూడెం కోటలోనే జరిగిందని, సాయుధ తెలంగాణ రైతాంగ పోరాటం ఇక్కడి నుండే ప్రారంభమైందని, సాహిత్యానికి నాంది కూడా ఇక్కడే పలికారని ఈ ప్రాంత చరిత్రను వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అధ్యక్షత వహించగా ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ సోమా భరత్‌కుమార్, జస్టిస్ రామలింగేశ్వరరావు, మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాద్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ముక్తేశ్వరరావు, తెలుగు భాషా ఉద్యమ సమాఖ్య గౌరవ ఉపాధ్యక్షుడు సాముల రమేష్‌బాబు, ఆంధ్రపత్రిక సంపాదకులు మాశర్మ, తెలుగు భాషోద్యమ సమాఖ్య అధ్యక్షుడు ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు, చరిత్ర పరిశోధకులు జితేంద్రబాబు, డాక్రి డైరెక్టర్ హిమబిందు, వేముల వెంకటేశ్వర్లు, ఖలీల్ అహ్మద్, సామినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా స్మృతి గ్రంధాలను మంత్రులు ఆవిష్కరించారు. కొమర్రాజు లక్ష్మణరావు సాహితీ సమాఖ్య సభ్యులు మంత్రులను, సభకు హాజరైన అతిధులను సన్మానించారు.



# భువనగిరి పోర్టుకు మాస్టర్ ప్లాన్



## టూరిజం అధికారులతో కలెక్టర్ సమావేశం

**భువనగిరి ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా టూరిజం శాఖ యాదాద్రి భువనగిరికి పూర్వ వైభవంలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో డిపిఆర్ తయారు చేయుటకు వచ్చిన సిబ్బంది గంగాధరం టీం లీడర్ ట్రబుల్ ముఖర్జీ మార్కెటింగ్ ఎక్స్పర్ట్ ఎం.సుమతి పీఎం అండ్ యుపి శశకుమార్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ మిస్టర్ శ్రీధర్ యుపి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసారు. తదుపరి భువనగిరి పోర్ట్‌కు సంబంధించి మాస్టర్ ప్లాన్ తయారు చేయుటకు గాను తగిన సలహాలను సూచనలు జిల్లా కలెక్టర్ నుండి సేకరించడం జరిగింది. మాస్టర్ ప్లాన్ ఎలా ఉండాలి హాస్పిలాటిస్ ఫెసిలిటీస్ ఎలా ఉండాలి, పార్క్ ఎలా ఉండాలి, రోడ్లు ఎలా ఉండాలి, లైటింగ్ సిస్టం ఎలా ఉండాలి, ఇంకా అవసరమైన ఏర్పాట్లపైన సుధీర్ఘమముగా సమావేశంలో జరపడం జరిగింది. ఇందులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి నాగిరెడ్డి, జిల్లా టూరిజం అధికారి కే.ధనంజనేయులు, మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, మౌంటినీరు అన్వితరెడ్డి పాల్గొన్నారు. ఇందులో ముఖ్యంగా జిల్లా కలెక్టర్ యోగా మెడిటేషన్ ఉండాలని భువనగిరి పోర్టు చుట్టూ ఆర్ రోడ్ కనెక్టివిటీ గురించి అవసరం ఉన్నంత పార్కింగ్ ఉండాలని రాక్ క్లైమ్బింగ్ ఇన్ ఇన్స్టిట్యూట్‌కు సంబంధించి చర్చించడం జరిగింది. ఈ భువనగిరి పోర్టు టూరిజం హబ్‌గా తయారైతే ఎంతోమందికి ఉపాధి కలుగుతుందని కూడా తెలియజేవారు. అంతేకాకుండా చుట్టుపక్కట ప్రాంతాలకు కూడా ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభిస్తుందని తెలియజేశారు.



# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

## -దిష్టిబొమ్మ దగ్ధం

## -క్షమాపణలు చెప్పకపోతే కాంగ్రెస్ నాయకులను తిరగనివవ్వం

## -ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

**భువనగిరి ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యవసాయ విద్యుత్‌పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం బాబు జగ్జీవన్‌రావు చౌరస్తాలో ధర్నా నిర్వహించి, రేవంత్‌రెడ్డి బొమ్మను దగ్ధం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అంనతరం ధర్నాను ఉద్దేశించి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చే 24 గంటల ఉచిత విద్యుత్‌ను రద్దు చేసి మూడు గంటల విద్యుత్ మాత్రమే ఇవ్వాలని అన్న రేవంత్‌రెడ్డి మాటలు కాంగ్రెస్ పార్టీ యొక్క రైతు వ్యతిరేక విధానాలకు నిదర్శనమని, తెలంగాణలో 24 గంటల ఉచిత విద్యుత్ వల్లనే రైతులు పంటలు పుష్కలంగా పండించుకుంటున్నారని, మళ్ళీ మూడు గంటల కరెంట్ ఇస్తే గత ప్రభుత్వాల హయాంలో రైతులు అనుభవించిన గోసలు పునరావృత్తం మవుతాయని తెలిసికూడా రేవంత్ ఈ రకమైన వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు పలు సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులతో పాటు రైతులకు సబ్సిడీపై విత్తనాలు, పనిముట్లు, రైతులు ఉచిత విద్యుత్‌తో, రైతుబంధుతో ఏ ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా ఉంటున్నారని, ఓర్వలేని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో లేనిపోని అపోహాలు కల్పిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సబబు కాదన్నారు. మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని, ప్రతిపక్షాలకు సుస్పష్టమైనదని అందుకే కాంగ్రెస్ వారికి పిచ్చెక్కి మతి భ్రమించి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ రైతే రాజు అనే నినాదంతో రైతులకు రైతు బందు, రైతు భీమా, ఉచిత విద్యుత్ పథకాలతో రైతులకు పలు వసతులను కల్పిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజా అభివృద్ధి కార్యక్రమాలు చేయడంలో ప్రభుత్వం ఎంతో ముందంజలో ఉందని, తెలంగాణ జిల్లాలలో ఏ గ్రామానికి పోయినా బిఆర్ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ వారు మరోమారు ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు మిమ్మలను రోడ్లపై కూడా తిరగనివ్వరని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కులపుల అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఏవి కిరణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, పోచంపల్లి ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ కోనపురి కవిత, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# వాహనదారుడిపై కానిస్టేబుల్ దాడి

## విరిగిన వేళ్ళు, పోలీసులకు ఫిర్యాదు



**మిర్యాలగూడ క్రైం, జూలై 13 ప్రభాతవార్త :** విదుల్లో ఉన్న కానిస్టేబుల్ బైక్ నడుపుతున్న వ్యక్తిపై దాడి చేయగా చేయి విరిగిన సంఘటన మిర్యాలగూడ పట్టణ శివారులో బుధవారం రాత్రి జరిగింది. బాధితుడు ఎర్ర సైదులు తెలిపిన వివరాల ప్రకారం ..డిసిఎం డ్రైవర్‌గా పనిచేస్తూ విధుల అనంతరం బైక్‌పై స్వగ్రామం త్రిపురారం మండలం బాబుసాయిపేట వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఎఫ్‌సిఐ వద్ద డ్రంక్‌డ్రైవ్ తనిఖీ చేస్తున్న ఓ కానిస్టేబుల్ బైక్ అపి తాళం తీసుకున్నాడు. తాళం ఇవ్వమని కోరితే లాఠీతో కొట్టి స్టేషన్‌కు తరలించి అక్కడ కూడా కొట్టారని అరోపించారు. పోలీసుల దాడిలో సైదులు చేయి వేళ్లు విరిగాయి. నిరసనగా గురువారం పట్టణ ట్రాఫిక్ స్టేషన్ ఎదుట డిసిఎం డ్రైవర్లు అందోళన చేసి దీంతో బాధితుడు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం:

మిర్యాలగూడ రూరల్, జూలై 13 (ప్రభాతవార్త)

రైతు వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను గురువారం బిఆర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు. మిర్యాలగూడ మండలం అవంతీపురం సబ్‌స్టేషన్ వద్దన చేపట్టిన నిరసనలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, సర్పంచ్ దుగ్యాల వెంకన్న, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, నాయకులు చిరుమామిళ్ల వేణుగోపాల్‌రావు, పోలగాని శ్రీనివాస్, పద్మయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, , రైతుబంధు సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ రూరల్, జూలై 13 (ప్రభాతవార్త)

ఏళ్ల తరబడి పేరుకపోయిన తమ సమస్యలను పాలకులు పట్టించుకోవడం లేదంటూ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం చేపట్టారు. మిర్యాలగూడ పట్టణంలోని సిఐటియూ, ఎఐటియుసి, టిజిపికేయు, ఐఎఫ్‌టియుల సంయుక్త అధ్వర్యంలో న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు చేపట్టిన దశల వారి ఉద్యమంలో భాగంగా సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య, డాక్టర్ జాడి రాజులు మాట్లాడుతూ అరకొర వేతనాలతో ఉన్న పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అర్హతలు గల వారికి ఉద్యోగోన్నతి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెన్నబోయిన వీరయ్యముదిరాజ్, రూతమ్మ, సైదులు, అనూక్, బుచ్చయ్య, సైదులు, మహేష్, సతీష్, మట్టయ్య, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులను ఆదుకోవాలి

నల్లగొండటౌన్ జూలై 13 (ప్రభాతవార్త)

చేనేత కార్మికుల దగ్గర నిల్వ ఉన్న కోట్లాది రూపాయల విలువ గల వస్త్రాలను ప్రభుత ్వం టిస్కో ద్వారా కొనుగోలు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రా ష్ట్ర అధ్యక్షుడు గంజి మురళీధర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం తెలంగాణ చేనేత కార్మికసంఘం నల్లగొండ జిల్లా కమిటి సమావేశం దొడ్డి కొమరయ్యభవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ పెట్టుబడి లేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా చేనేత కార్మికులు తాము నేసిన వస్త్రాలను సరైన మార్కెట్ సౌకర్యం లేక తీవ్ర ఇబ ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయల విలువ గల పట్టు, కాటన్ వ స్త్రాల నిల్వలు పేరుకుపోవడంతో చేనేత కార్మికులకు పని లేకుండా పోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం హ్యాండ్లూమ్ బోర్డు ఎత్తివేసి చేనేత వస్త్రాలపై జీఎస్‌టి విధించి మరింత భారం మోపిందని ఆరోపించారు. తక్షణమే పేరుకపోయిన నిల్వలు కొనుగోలు చేసి చేనేత కార్మికులకు పని కల్పించకపోతే ఆకలిచావులు, ఆత ్మహత్యలు పెరిగిపోయే ప్రమాదంఉందన్నారు. చేనేత కార్మికులకు 75సంవత్స రాల వరకు, చేనేత, పవర్‌లూమ్ కార్మికులకు బీమా వరి ్తంపజేయాలని, చేతివృత్తిదారులకు ప్రభుత్వం ఇస్తున్న రూ.లక్ష రుణం, ఇంటి స్థలం కలిగిన చేనేత కార్మికులకు రాష్ట్రప్రభుత్వంరూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజనాపథకం ద్వారా రూ.10లక్షలు ఇచ్చి ఇల్లు,వర్ క్ షర్ ్ నిర్మాణం చేసుకునే విధంగా ఆదుకోవాలని కోరారు. ఇంటి స్థలం లేని కార్మికులకు ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలని కోరారు. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి బడ్జెట్‌లో నిధులు కేటాయించి బలోపేతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ ్యక్షులు కర్నాటి శ్రీరంగం, రాపోలు వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి రావిరాల మారయ్య, గోషిక నర్సింహ, వనం గణేష్, రావిరాల వెంకటేశం,ఏలె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

ఆలేరు, జూలై 13, (ప్రభాతవార్త:

ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఎ ఇక్బాల్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సీపీఎం ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం ఆసుపత్రి ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని 2018 సాధన ఎన్నికలకు ముందు మన ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ బహిరంగ సభలో హామీ ఇచ్చారని ఆ హామీ ఇప్పటివరకు నెరవేర్చలేదని దీనివల్ల ఈ ప్రాంత ప్రజలు వైద్య సేవల కోసం అనేక ఇబ్బందుల పడాల్సి వస్తుందని ప్రభుత్వ ఆసుపత్రికి సమీపంలో జాతీయ రహదారులు ఇతర మండలాలు దగ్గరగా ఉండడం వలన ఈ ఆసుపత్రికి ప్రమాద బాధితులు ఇతర రోగులు అధిక సంఖ్యలో వస్తున్నప్పటికీ వస్తున్నటువంటి రోగులకు తగు రీతిలో వైద్య సేవ అందించలేకపోతున్నారని అన్నారు. ఆలేరు ప్రభుత్వాసుపత్రిలో దయనీయమైన ఈ పరిస్థితులు ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి గొంగిడి సునీమ మహేందర్‌రెడ్డి ఎప్పుడు కూడా దీనిపై దృష్టి పెట్టలేదని అంతేకాకుండా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాలు నిర్వహించడంలో తీవ్ర జాప్యం జరిగిందని దీనివల్ల సమస్యలు పరిష్కారం కాలేదని ఆలేరు నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ ఇక్కడ 100 పడకల ఆసుపత్రి మంజూరు చేస్తామని చెప్పి మంజూరు చేయకపోవడం ఈ ప్రాంత ప్రజలపై వారు సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా స్పందించి ఆలేరులో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉ న్నటువంటి సమస్యలను ప రిష్కరించి ఆలేరులో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, సీఐటీయు జిల్లా నాయకులు మొరిగాడి రమేస్, రైతు సంఘం మండల కార్యదర్శి సూదగాని సత్యరాజయ్య, ఘనగాని మల్లేష్, వ్యవసాయ వడ్డేమాన్ బాలరాజు, కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మగంటి లక్ష్మీనారాయణ, మొరిగాడి అజయ్, చెన్న రాజేష్, కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి మిట్ట శంకరయ్య, ఎండి మతిన్, ఎండీ ఖలీల్, ఘనగాని రాజు, గాడిపెల్లి ప్రశాంత్, మాదాని నవీన్, గొదుగు దాసు, చౌడబోయిన యాదగిరి, నిడిగొండ వాలి, దండు ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.



# జిపి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

మోటకొండూరు (ప్రభాతవార్త:

జిపి కార్మికులను సమస్యలను పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. మోటకొండూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మి సంఘాల మండల జెఎసి ఆధ్వర్యంలో గత 8 రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు, కారోబార్‌లు, బిల్లు కలెక్టర్లు చేస్తున్న నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా హరిశంకర్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికుల, కారోబార్‌ల, బిల్ కలెక్టర్ల న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలని ఆయన కోరారు. గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ కార్యదర్శి పిసరి తిరుమల్‌రెడ్డి, మోటకొండూర్ మండల బీజేపీ అధ్యక్షులు జోరుక ఎల్లేష్ ముదిరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు తండ, కృష్ణ గౌడ్, చిర్ర రవీందర్, సిఐటియు నాయకులు కొల్లూరి ఆంజనేయులు, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బైరపాక స్వామి, మండల ప్రధాన కార్యదర్శి గంగారపు నరేశ్, మండల కార్యదర్శి గద్దం రమేష్ గౌడ్, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఆడెపు స్వామి, బీజేపీ నాయకులు క్యాసగల్ల మహేందర్, మల్లం కృష్ణ గౌడ్, పల్లె నరేందర్, కార్మిక సంఘాల నాయకులు, గోసంగి పరమేశ్, బోగారం వీరాస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి జూలై 13 (ప్రభాతవార్త)



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణ ఒను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 13 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన మాడుగుల వెంకటప్పయ్యకు సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.34వేల చెక్కును గ్రామ సర ్పంచ్ షేక్ సలీమా రంజాన్ అందజేశారు. ఈ కార ్య క్రమంలో ఉప సర ్పంచ్ శీలం ఆదెమ్మ, దేవాలయ చైర్మన్ గండుసైదులు, బిఆర్ఎస్ నాయకులు షేక్ అలీ, గూడెపు నాగలింగం, గువ్వల ఆంజనేయులు, గంధసిరి మిన్నయ్య, తాళ్ల వెంకటేష్, సురభి కుషేల్ తదితరులు పాల్గొ ్నారు.

## శ్రీస్వామివారికి లక్ష పుష్పార్చన

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో గురువారం రోజు ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని శ్రీ స్వామివారికీ లక్ష పుష్పార్చాన నిర్వహించిన ఆలయ అర్చకులు ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మ కర్త నరసింహమూర్తి ఆలయ అధికారులు ఏఈఓ రఘు, సూపరిడెంట్ సురేందర్ రెడ్డి సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ధరణి ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి కృషి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 13 (ప్రభాతవార్త)



తహసిల్దార్ కార్యాలయాల్లో ధరణి ఆపరేటర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట ధరణి ఆపరేటర్ల సంఘ అధ్యక్షులు చెన్నగాని పురుషోత్తంగౌడ్ ఆధ్వర్యం లో ధరణి ఆపరేటర్లు ఎమ్మెల్యే సైదిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్‌లోని కంప్యూటర్ ఆపరేటర్లకు ఇస్తున్న వేతనం ధరణి ఆపరేటర్లకు కూడా ఇవ్వాలన్నారు. మహిళ ధరణి ఆపరేటర్లకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. అదేవిధంగా ప్రతి నెల 5వ తేదీ లోపు తమ వేతనాలు అందేవిధంగా చూడాలన్నారు. ఇఎస్ఐ, పిఎఫ్ఆర్ కార్డులు అందించాలని కోరారు. ఈ కార్య క్రమంలో కోశాధికారి రాతికింది గురుప్రసాద్‌గౌడ్, హుజూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చిన్నగౌడ్, గణేష్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# భూ దందా లో ఉపాధ్యాయుల కుమ్ములాట

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు పై మరొక ఉపాధ్యాయుడు దాడి.

చివ్వెంల,జూలై 12, (ప్రభాతవాం :
భూతగాదాల నేపథ్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు పై మరొక ఉపాధ్యాయుడు దాడి చేసిన సంఘటన గురువారం ఉదయం మండల పరిధిలోని కుడ కుడ శివారులో చోటుచేసుకుంది.స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుడ కుడ శివారులో (309 సర్వే) 8 మంది కలిసి 2 ఎకరాల 6 గుంటలు భూమి కొనుగోలు చేశారని పోలీసులు తెలిపారు.అందులో నట్టే సృజన్ కుమార్ కు (ప్రభుత్వ ఉపాధ్యాయుడు) చెందిన 20 గుంటల భూమి ఉంది.సృజన్ కుమార్ కు చెందిన భూమి పక్కనే సూర్యాపేటకు చెందిన వల్లెం శంకర్ ప్రసాద్ (ప్రభుత్వ ఉపాధ్యాయుడు) కు కొంత భూమి ఉంది. వీరిద్దరి భూమి పక్కన ఉన్న మరో వ్యక్తి, తన భూమిలో హద్దురాలను ఏర్పాటు చేసుకుంటుండగా, సృజన్ కుమార్ తో పాటు వల్లెం శంకర్ ప్రసాద్ కు సమాచారం ఇచ్చారు. హద్దురాలను సరిచేస్తున్న క్రమంలో సృజన్ పై, శంకర్ ప్రసాద్ తన అనుచరుడు రియల్ ఎస్టేట్ వ్యాపారి పాల సైదులు తో కలిసి అకారణంగా బండరాయితో దాడి చేశాడని పోలీస్ లు తెలిపారు. అనంతరం గాయాలైన సృజన్ తన భార్య జ్యోతి కి సమాచారం ఇవ్వడంతో, సంఘటన స్థలానికి వచ్చిన జ్యోతి పై కూడా భౌతికంగా దాడి చేశారు.వారు వెంటనే పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు.పాఠాలు చెప్పే బడిపంతులు భూమి విషయంలో గొడవ పడి బజారున పడ్డారు. అందరూ సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన వారే కాగా, దాడి చేసిన ఉపాధ్యాయుడిని కాపాడేందుకు ఉపాధ్యాయుల సంఘ నాయకులు రంగ ప్రవేశం చేసి పోలీస్ స్టేషన్లోనే సెటిల్మెంట్ల కు తెర లేపారు. నట్టే సృజన్ కుమార్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ టు పసుపులేటి మధు నాయుడు కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలను ప్రజలే రక్షించుకోవాలి

మోతె, జూలై 13 (ప్రభాతవార్త
ప్రభుత్వ పాఠశాలలను ప్రజలే రక్షించుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అల్గుబెల్లి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని రావిపహాడ్ గ్రామంలో నర్సింహరావు అధ్యక్షతన గ్రామ ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రుల సమక్షంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ పేద తల్లిదండ్రుల చదువుల కోసం ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలు పంపి పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు చేయడం వలన పేదలు మరింత పేదలవుతున్నారని, వీటికి పరిష్కారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టుకోవాలని కోరారు. అదే విధంగా ప్రభుత్వం కూడా పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపరచాలని, ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించి నాణ్యమైన విద్యనందించేందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఈ




కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్యామలేటి కోటేష్, ఉపసర్పంచ్ మోహన్‌రెడ్డి, ఎంపీవో గోపాల్‌రావు, తెలంగాణ పౌరస్పందన వేదిక జిల్లా అధ్యక్షుడు ధనమూర్తి, కె. మంగ, ఝాన్సీ, ప్రధానోపాధ్యాయుడు మోతీలాల్, పాపిరెడ్డి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కట్కూరి గన్నారెడ్డి ద్వితీయ వర్ధంతి

సూర్యాపేట కల్చరల్, జూలై 13 (ప్రభాతవార్త
సూర్యాపేట మున్సిపల్ చైర్మన్‌గా, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రజలకు సేవలందించిన దివంగత నాయకులు కట్కూరి గన్నారెడ్డి ప్రజల హృదయాల్లో నిలిచిపోయి ఉంటారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. ప్రజా నాయకులు కట్కూరి గన్నారెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారులు కౌన్సిలర్ కట్కూరి కార్తీక్‌రెడ్డి, కపిల్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం వాణిజ్య భవన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అల్పాహారం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గన్నారెడ్డి 40 సంవత్సరాల పాటు రాజకీయాల్లో ఉండి ప్రజలకు తనదైన శైలిలో సేవలందించారన్నారు. వారి కుమారులు ఆయనను ఆదర్శంగా తీసుకుని పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కట్కూరి కార్తీక్‌రెడ్డి, సలిగంటి వీరేంద్ర, తౌనుకునూరి సంతోష్, గుణగంటి వంశీ, కొప్పుల క్రాంతిరెడ్డి, బిట్టు నాగరాజు, సలీం, సైదులు, విజయకృష్ణ, లక్ష్మీ, నర్సింహ తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద వద్ద పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బైరు శైలేందర్, రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

ఆలేరు, జూలై 13, (ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలో గురువారం రోజున స్థానిక పాలకేంద్రం 163 జాతీయ రహదారిపై డీసీసీబీ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యాలను నిరసనగా రాస్తారోకో చేస్తూ దిష్టిబొమ్మను చెప్పులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 24 గంటలు కరెంట్ ఇస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు పిచ్చి వ్యాఖ్యలు చేస్తున్నారని రానున్న ఎన్నికల్లో రైతులు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ మోతుపల్లి జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మన్ పొరెడ్డి శ్రీనివాస్, డైరెక్టర్, కుందే సంపత్, పత్తి వెంకటేష్, పాషికంటి శ్రీనివాస్, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, ఐలి కృష్ణ, మొరిగాడి వెంకటేష్, దాసి సంతోష్, ఎస్‌కే మహమూద్, దొంతుల ఎల్లేష్, అందె భరత్, ఎండీ ఫయాజ్, మహిళా పట్టణ సీసా మహేశ్వరీ, మండల అధ్యక్షులు కసగాళ్ల అనసూర్య, బాగ్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐకు గౌడ సంఘం నాయకుల సన్మానం

పెన్‌పహాడ్, జూలై 13 (ప్రభాతవార్త



ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ నర్సిం ఓగ్ వెంకన్నను మండల కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నాయకులు గురువారం ఘణంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు, సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ షీల్డ్‌లను అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు, మండల అధ్యక్షుడు పొడిశెట్టి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు అబ్బగాని కాశయ్య, బోడ సైదులు, బోడ పరశురాములు, బెల్లంకొండ దాంగే, కప్పల సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు మామిడి సర్వయ్య, మేకపోతుల రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

మోతె, జూలై 13 (ప్రభాతవార్త
మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త రంజిత్‌కుమార్ మరణించిన విషయం తెలుసుకుని కోదాడ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ. 5 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెరుపల్లి యల్లయ్య, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డికొప్పుల వీరారెడ్డి, మాజీ ఎంపిటిసి గుండెపురి వెంకన్న, ఎంఎస్ విద్యా సంస్థల సీఈవో ఎస్ఎస్‌రావు, గ్రామశాఖ యూత్ అధ్యక్షుడు నవిలే అనిల్ పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

## జోరుగా మహిళా కోలాట పోటీలు

పెన్‌పహాడ్, జూలై 13 (ప్రభాతవార్త



మండల స్థాయి జీజేఆర్ కప్ క్రీడా పోటీల్లో భాగంగా వివిధ గ్రామాల నుండి విచ్చేసిన మహిళలు మహిళా కోలాట పోటీలను ప్రదర్శించగా ప్రదర్శన జోరందుకుని చూపరులను కనువిందు చేసింది. గురువారం ఈ సందర్భంగా మండలంలోని దుబ్బతండ, దోసపహాడ్, లింగాల, మాచారం, న్యూ బంజారాహిల్స్ గ్రామాలతో పాటు వివిధ గ్రామాల నుండి మహిళా కోలాట కళాకారులు వారి కోలాట ప్రదర్శనలు కోలాట మాస్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగంధర్, జిల్లా నాయకులు మామిడి అంజయ్య, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, నాయకులు ఎగ్గడి మురళి, రవి యాదవ్, గుర్రం అమృతారెడ్డి తదితరులు పాల్గొన్నారు. జీజేఆర్ కప్ క్రీడా పోటీల్లో భాగంగా నిర్వహించిన కబడ్డి పోటీలు రసవత్తరంగా సాగాయి.

## పంచాయితీ కార్మికుల వంటా వార్పు


పెన్‌పహాడ్, జూలై 13 (ప్రభాతవార్త



గ్రామపంచాయితీ కార్మికులు తమ సమస్యల సాధనకై నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం 8వ రోజు మ ండల పరిషత్ కార్యాలయం ఎదుట వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించి నిరసన తెలిపారు. పంచాయితీ కార్మికుల సమ్మెకు కల్లుగీత కార్మిక సంఘం, బీఎస్పీ నాయకులు తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ, మడ్డి అంజిబాబు, ధనియాకుల శ్రీనివాస్, రణపంగ వెంకన్న, నకిరేకంటి నర్సయ్య, మట్టయ్య, శ్రీను, దూదియా, ఏడుకొండలు, రవి, నాగరాజు, వెంకన్న, ఎల్లమ్మ, సైదమ్మ, లక్ష్మయ్య, విజయ్, రమేష్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న మృతి పట్ల సంకినేని సంతాపం

పెన్‌పహాడ్, జూలై 13 (ప్రభాతవార్త



మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన కొత్త వెంకన్న ఇటీవల మృతి చెందగా ఆయన మృతి పట్ల బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు గురువారం గ్రామంలోని ఆయన నివాసానికి విచ్చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పోకల రాములు, వివిధ పార్టీల నాయకులు కృష్ణారెడ్డి తదితరులున్నారు.

# లైన్స్ క్లబ్ ఆఫ్ మీర్పేట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**
తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లైన్స్ సభ్యుడు, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు అంబటి చెన్న కృష్ణయ్య జన్మదినం సందర్భంగా విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మీర్పేట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామస్తులకు ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ బి.మల్లికార్జున్ మాట్లాడుతూ.. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, కంటి చూపు తక్కువ ఉన్న, కంటి సమస్యలున్న ఉచితంగా కంటి అద్దాలు, అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఘనంగా సన్మానించారు.




ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎస్.సత్యనారాయణ నేత, అడ్వైజర్ అంజిరెడ్డి, సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి, గ్రామసర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు పెండెం రవి, ప్రధానోపాధ్యాయుడు జైనుల్లావుద్దీన్, ఉపాధ్యాయులు నాగరాణి, శ్రీనివాసులు, సుభాషిని, సుజాత, కళ్యాణి, బాలస్వామి, లైన్స్ సిబ్బంది భాస్కరాచారి, వీటి సుదర్శన్‌రెడ్డి, నవీన, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి వార్త

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మడలం మోతిరం తండా గ్రామపంచాయతీలో గల కొత్త బావి తండాకు చెందిన బానోత్ లక్ష్మికి రూ.60వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్‌లు గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపరెడ్డి నరేందర్‌రెడ్డి, పిఏసిఎస్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, నాయకులు బానోత్ భాస్కర్‌నాయక్, బాలు నాయక్, పాండు నాయక్, పాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్వర్తి గ్రామ సర్పంచిగా పసల అన్నమేరీ తిరిగి నియామకం కొనసాగవచ్చు

**వలిగొండ ప్రభాతవార్త:**
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మండలంలోని వెల్వర్తి గ్రామ సర్పంచిగా పసల అన్న మేరీ కొనసాగన్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పసల అన్నమేరీ మాట్లాడుతూ మా గ్రామం 60 సంవత్సరాల నుండి అభివృద్ధి కానీ గ్రామాన్ని ఈ నాలుగు సంవత్సరాలలో నేక అభివృద్ధి పనులు చేసాను, నా అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక కొందరు వ్యక్తిగతంగా కక్ష కట్టి నాపై అనవసరమైన అభియోగాలు మోపి రాద్ధాంతం చేస్తున్నారు. వారు చేసిన అభియోగాలు కలెక్టర్ అధికారులు పరిశీలించి సరైన ఆధారాలు లేనందున వారి యొక్క అభియోగాలు చెల్లవని, కొట్టివేసారని, నావైపు న్యాయం ఉన్నందున మళ్లీ నేను గ్రామ సర్పంచ్‌గా కొనసాగవచ్చునని కలెక్టర్ ప్రొసీడింగ్ కాపీ ఇచ్చారు. ఆర్డర్ కాపీ చూపిస్తూ ఆమె పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏమైనా పొరపాట్లు జగరకుండా చూసుకుంటానని అన్నారు. ఎమ్మెల్యే సహాకారంతో మళ్లీ రూ.60లక్షల గ్రామ అభివృద్ధికి నిధులు తెచ్చానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎదవల్లి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ ఉక్కుర్తి స్వామి, వార్డు మెంబర్ వెంకటేశం, మాజీ



ఎంపీటీసీ గుండు శేఖర్, గుడి చైర్మన్ నానమాల ఉప్పలయ్య, పాల సంఘం మాజీ చైర్మన్ బూడిద పాపయ్య, సెక్రెటరీ మీసం నరేందర్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



మండలంలోని గొల్లగూడెం గ్రామంలో ఎస్‌డిఎఫ్ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు పనులకు గురువారం ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్‌లు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనా పాండు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, నాయకులు బానోతు భాస్కర్‌నాయక్, బాలు నాయక్, పాండు నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగాల జిల్లా భవన సముదాయానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

**వలిగొండ ప్రభాతవార్త:**
తెలంగాణ బేడ బుడగ జంగాల బుడగ జంగాల బుడగ జంగాల జిల్లా భవనానికి భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి జిల్లా కేంద్రంలో శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణానికి 10లకల రూపాయలు మంజూరు చేయడం జరిగింది అదే విధంగా అధనంగా 5లకలు రూపాయలు ఇవ్వాలని కోరడం జరిగింది దానికి సానుకూలంగా స్పందించి మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు పర్వతం గిరి, కళ్లెం ముత్తు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూర్పాటి నరసింహా, ఎదురుగట్ల



రాములు, మోతే, చిన్న జంగయ్య, మిరియాల యాదగిరి జిల్లా నాయకులు. మండల నాయకులు, గ్రామాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్(టీఎస్‌సీపీఎస్ఈయు) ఆధ్వర్యంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ సాధించాలనే సంకల్పంతో తలపెట్టిన పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్‌ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆత్మకూరు(ఎం) తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్‌సీపీఎస్ఈయు యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి దొడ్డి రవి మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధ్యాయుల పెనుభూతంగా మారినటువంటి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని కోరుతూ పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్(ఎన్ఎంఓపీఎస్) సెక్రెటరీ జనరల్, మన రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ సారథ్యంలో ఈనెల 16న జోగులాంబ గద్వాల్ జిల్లా ఆలంపూర్ నుండి ప్రారంభమై రాష్ట్రంలోని 33 జిల్లాల గుండా అభి నహీతో కభీ నహీ అనే నినాదంతో ఈనెల 31 వరకు సాగుతుందని అన్నారు. తదుపరి ఆగస్టు 12వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమం




నిర్వహిస్తామని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్య అశోక్, ఉపాధ్యాయిని దర్శనం వెంకన్న, జూకంటి కరుణాకర్, తొంట సత్యనారాయణ, పాండు రంగం, ఎలిమినేటి సోమయ్య, హరిప్రసాద్, అశోక్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, రాజు, చంద్రమౌళి, గోపాల్, సునీత, హరిత హ్యారియట్, ఇందిర ప్రియ, సుజన, సునీత, ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీన వైద్యులు జిల్లా అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**
తుర్కపల్లి మండల కేంద్రంలో గురువారం సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యకుడు అంబటి చెన్న కృష్ణయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసారు. అనంతరం ఆయనను



ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు మండల అధ్యకుడు పెండెం రవి, ప్రధాన కార్యదర్శి దుగ్యాల రవికుమార్, ఉపాధ్యక్షుడు కసిర బోయిన బాలయ్య, గ్రామీణ వైద్యులు బొడ్డు కృష్ణ, కళ్యాణం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కుల సంఘాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

**భువనగిరి ప్రభాతవార్త:**
స్థానిక శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి 11వ వార్డులో ఎల్లమ్మ గుడి వద్ద నాయీబ్రాహ్మణ కుల సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి అనంతరం 32వ వార్డు తారక రామ నగర్‌లో బుడగ జంగాల కులస్తుల సంఘ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతనే సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని కులాలకు సముచిత ప్రాధాన్యత ఒతరించుకుందన్నారు. నాయీబ్రాహ్మణులకు ఉచిత కరెంట్ అందజేసి కులవృత్తుల రూ.లక్ష ఆర్థిక సహాయంతో దళితులకు దళిత బంధు కార్యక్రమాలతో వారికి లబ్దిచేకూర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని ఆయన కొనియాడారు. ఈ



కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడలు అమరేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, జిల్లా పరిషత్ సభ్యులు సుబ్బూరు బీరు మల్లయ్య, నాయి బ్రాహ్మణ, బుడగ జంగాలు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితునికి ఎల్‌ఓసి చెక్ అందించిన ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి

**వలిగొండ ప్రభాతవార్త:**
మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన కీళ్ళకు సంబంధించిన వ్యాధితో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మెరుగైన వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరి అయినా రూ.2లక్షల50 వేల చెక్కును గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి బాధితురాలి కుటుంబ సభ్యుడు కలుకూరి సాయికుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా నాయకులు మొగిలి శ్రీనివాస్ గౌడ్, వెల్వర్తి గ్రామశాఖ అధ్యక్షులు కలుకూరి రాములు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి, సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, బిక్షపతి, సలీం తదితరులు పాల్గొన్నారు.

# హరితహారంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

నేరేడుచర్లటౌన్ జూలై 13 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డిలు కోరారు. నేరేడుచర్లమున్సిపాలిటీపరిధిలో 13వవార్డులోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటిన సందర్భంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించి నేరేడుచర్ల పట్టణ పచ్చదనానికి సహకరించాలని కోరారు. పచ్చదనంతో వాతావరణ సమతుల్యత ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి పున్న నాగిని, గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, 6వ వార్డ్ కౌన్సిలర్ తాళ్లూరి సాయి, సంయుక్త కార్యదర్శి గంట సైదులు,



మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మలూరి సైదిరెడ్డి, వైద్య సిబ్బంది, మున్సిపాల్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలి

మేళ్ళచెరువు జూలై 13 ప్రభాతవార్త

స్థానిక మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం గ్రామపంచాయితీ పారిశుధ్య కార్మికుల సిబ్బంది మండలస్థాయి నిరవధిక సమ్మె, నిరసన కార్యక్రమాలలో భాగంగా అంబేద్కర్ విగ్రహం వద్ద వరకు నల్లబ్యాడ్జీలను కళ్లకుకట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమ్మె సభలో సంఘ అధ్యక్షులు అన్నెపంగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో పని చేస్తున్న ఉద్యోగులందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం నెలకు రూ.25వేలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, గ్రామాల అభివృద్ధి కోసం ప్రతినిత్యంశ్రమ చేస్తున్న నిరుపేద సిబ్బంది కుటుంబాలకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ వెంటనే జోక్యం చేసుకొని అందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సమ్మె, నిరసనల కార్యక్రమాలలో పసుపులేటి మల్లికార్జున్‌రావు, జనిగె



వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, కోడె సత్యం, చినపంగు కోటయ్య, సాదా వెంకన్న, కేతవరపు సైదులు, చలమల్ల వెంకటేశ్వర్లు, కాశయ్య,నాగిరెడ్డి, మోషయ్య, వీరయ్య భూలక్ష్మి మరియమ్మ, వనిత, రాణి, జ్యోతితోపాటు అన్ని గ్రామపంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.

# స్థలదాతకు సన్మానం

## -కృష్ణారెడ్డి దాతృత్వం అద్వితీయం

నేరేడుచర్లటౌన్ జూలై 13 ప్రభాతవార్త

నేరేడుచర్లలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ భవన నిర్మాణానికి 125 గజాల స్థలం విరాళంగా ఇచ్చిన కొణతం కృష్ణారెడ్డి సంధ్య దంపతులను గురువారం స్థానిక విజయదుర్గ ఆలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొణతం సత్యనారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్ చిన్న వెంకటరెడ్డిలు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల భవన నిర్మాణానికి స్థలం విరాళంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ విరాళాన్ని సద్వినియోగం చేసుకొని త్వరితగతిన భవన నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. అంతేగాకుండా అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి కూడా స్థలం విరాళంగా అందజేసి ఆయన దాతృత్వాన్ని చాటుకున్నారన్నారు. అనంతరం కృష్ణారెడ్డి



దంపతులను పూలమాలలు, శాలువాలతో, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకారం వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్.పూర్ణచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి పోతుగంటి సత్య నారాయణ, కోశాధికారి సుభాష్ చంద్రబోస్, ఉపాధ్యక్షులు ఎస్.సీతారాములు, బి.తెరిసా, జి.వీరారెడ్డి, జిలకర రామస్వామి, మాజీ అధ్యక్షుడు చావా వీరభద్రరావు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, శ్రీవాణి స్కూల్ డైరెక్టర్ కొణతం సీతారాంరెడ్డి, కొప్పుల రంగారెడ్డి, బొద్దుపల్లి సుందరయ్య, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వార్షికోత్సవ బుక్‌ను ప్రారంభించిన నారబోయిన

మునుగోడు జూలై 13 ప్రభాతవార్త

వార్త దినపత్రిక 27వ వార్షికోత్సవ బుక్‌ను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ గురువారం మునుగోడు మండలకేంద్రంలోని ఆయన నివాసంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27సంవత్సరాలుగా ప్రజలకు సన్నిహితంగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు రావడంలో ప్రథమ భూమిక పోషిస్తుందన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలే లక్ష్యంగా ముందుకు సాగుతూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అనంత లింగస్వామిగౌడ్, వార్తఉమ్మడి జిల్లా బ్యూరో ఇంచార్జ్ ముత్యాలు, మండల విలేకరి జీడిమడ్ల బాబు ఉన్నారు.




# జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నూతనకల్ 13 ప్రభాతవార్త

ఈ నెల 20న జరిగే జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారిణి కీసర అశ్రితరెడ్డి అన్నారు. గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంగనివాడీ టీచర్లకు పాఠశాల టీచర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ నులి పురుగులు ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగనివాడీ టీచర్లు, పాఠశాల టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త



# ఉత్సాహభరితంగా 24గంటల ఏకానామం

మేళ్ళచెరువు జూలై 13 ప్రభాతవార్త



స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం కామికా ఏకాదశి గురు ఏకాదశి సందర్భంగా హరే రామ హరేరామ .. రామ రామ హరే హరే.. హరే కృష్ణ ..హరే కృష్ణ..కృష్ణ ..కృష్ణ హరే హరే.. 24 గంటల ఏకానామం ఉత్సాహభరితంగా కొనసాగుతున్నది. ఈ సందర్భంగా సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతములు, పంచామృతాభిషేకములు, సప్తహారతులు, కుంకుమార్చనలు, విశేష పూజలు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ, భజనకార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మతోపాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సిమెంట్ పరిశ్రమల కార్మిక సమస్యలు పరిష్కరించాలి

మేళ్ళచెరువు జూలై 13 ప్రభాతవార్త




మండలంలోని రామాపురంలో జరిగిన సిమెంట్ పరిశ్రమల కార్మికుల సభలో సిఐటియు జిల్లా బాధ్యుడు వట్టెపు సైదులు మాట్లాడుతూ పరిశ్రమలలో పని చేసే కార్మికుల సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ నెల 14వ తేదీన కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇట్టి ధర్నాలో సిమెంట్ పరిశ్రమల కార్మికులందరు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సిమెంట్ పరిశ్రమల కార్మిక సంఘ అధ్యక్షులు పాలిశెట్టి నాగేశ్వరరావు, కాంతారావు, ఎం.ఎస్.రావు, తీగల శ్రీను, వీరబాబు, ఆజాముద్దీన్, మల్లయ్య, లక్ష్మయ్య,సురేష్, సాయితోపాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# పేదలకు సేవ చేయడమే ఆరాధ్య ఫౌండేషన్ లక్ష్యం

నూతనకల్ 13 ప్రభాతవార్త



పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయడం కోసం మాత్రమే ఆరాధ్య ఫౌండేషన్ పనిచేస్తుందని ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆరాధ్య ఫౌండేషన్ మండల బాధ్యులు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 9 మండలా ఆరాధ్య ఫౌండేషన్ కమిటీ ప్రమేయం లేకుండా చైర్మన్ ఫోటో కాని ఆరాధ్య ఫౌండేషన్ లోగో కాని ఏలాంటి బ్యానర్స్‌లో వేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయాలి

## - ప్రభుత్వ పాఠశాలల ఖాళీ స్వీపర్ పోస్టులు భర్తీ చేయాలి



నల్లగొండటౌన్ జూలై 13 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పరిషత్, మండల పరిషత్ స్కూళ్లలో గత 50 సంవత్సరాలుగా పని చేస్తున్న స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సరికాదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా పరిషత్ ముందు తెలంగాణ రాష్ట్ర,జిల్లా మండల పరిషత్ స్కూల్ స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ వేతనం రూ.1623లు, రూ.4వేల వేతనం చెల్లిస్తూ వెట్టిచాకిరి చేయించుకుంటుందని ఆరోపించారు. జీవితాంతం స్కూల్ స్వీపర్లుగా పని చేస్తూ మరణించిన కుటుంబాలను కనీసం కనికరించలేదని, మరణించినపుడు చావు ఖర్చులు కూడా ఇవ్వలేదన్నారు. మరణించిన స్వీపర్ల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని, వయసు పైబడిన వారికి రూ.15లక్షల రిటైరె ్మంట్ బెనిఫిట్ ఇవ్వాలని, రూ.10,500లు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక పాఠశాలల్లో స్వీపర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. స్వీపర్లను పర్మినెంట్ చేసి ఖాళీ పోస్టులు భర్తీ చేసే వరకు ఇతర సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ నిరాహార దీక్షలో తెలంగాణ రా ష్ట్ర మండల పరిషత్, జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పనస నరసింహాగౌడ్, ఉపాధ్యక్షులు ఎండి.సత్తార్, పి.ఎల్లయ్య, ఎండి.అనీఫ్, కె.యాదగిరి, నాగయ్య, లింగయ్య, ఎం.దేవి, కోటయ్య, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ చేయూత

తుంగతుర్తి 13 ప్రభాతవార్త



తుంగతుర్తి మండలంలోని కర్విరాల కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలకు ఇంగ్లీష్ మీడియం పాఠ్య పుస్తకాలను హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం అందజేశారు. ఈ మేరకు స్వగ్రామానికి చెందిన నలమాస భాస్కర్ తన భార్య మహేశ్వరి జన్మదినం సందర్భంగా అందజేసిన రూ.15 వేల ఆర్థిక సహకారంతో పాఠ్యపుస్తకాలతో పాటు కరెంట్ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ సభ్యుడు వర్దెల్లి మహేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థులకు కూడా కార్పోరేట్ స్కూల్స్‌లో లభించే విద్యనే ఈ విద్యార్థులకు కూడా అందించాలనే ఉద్దేశంతో వారికి కావాల్సి న పుస్తకాలు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులంతా బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో స్థిర పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్డల లింగరాజు, వర్దెల్లి భవాని, పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం అ స్ర పర్వీన్, ఉపాధ్యాయులు నాగేశ్వరి, విజయ్‌కుమార్, ఎస్ఎంసి చైర్మెన్ అంజయ్య, అంగనివాడీ టీచర్లు శారద, లక్ష్మిబాయి, గ్రామస్తులు సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలు గెంటివేతపై ఆర్ఐ విచారణ

శాలిగౌరారం 13 ప్రభాతవార్త



తిండి పెట్టకుండా ఇంటి నుండి వృద్ధురాలును గెంటివేసిన విషయంపై పత్రికలో కథనం చూసి తహసీల్దార్ ఆదేశానుసారం ఆర్ఐ నవీన్‌కుమార్ గురువారం శాలిగౌరారం గ్రామపంచాయతీ ఆవాసం బాలిశెట్టిగూడెం గ్రామంలో బట్ట ఎల్లమ్మ ఇంటికి వెళ్లి విచారణ చేయగా దరఖాస్తులో వచ్చిన ఫిర్యాదు నిజమేనని వృద్ధురాలును ఇంట్లో పెట్టుకోకుండా బయటకు గెంటివేసిన విషయం చుట్టుపక్కల వారిని విచారణ చేయగా అత్తను నానా ఇబ్బందులకు గురి చేశారని తెలపడంతో తగు చర్యలు తీసుకుంటామని కోడలును మనవళ్లను హెచ్చరించి ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఆమెను ఇంట్లోకి తీసుకుపోయి సాదకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మకు ఉరి

నల్లగొండటౌన్ జూలై 13 ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు గురువారం నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్‌లో సబ్‌స్టేషన్ ముందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను ఉరి తీశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల తమనిజ స్వరూపాన్ని బయటపెట్టుకుందని, అందుకే రైతులోకం యావత్తు తమ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్, బిజెపిల వైఖరి అర్థమైందని, వచ్చే ఎన్నికలలో రైతులు ఆ రెండు పార్టీలను చిత్తు చిత్తుగా ఓడించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి, చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, మాలె శరణ్యరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, జమాల్ ఖాద్రి, జిల్లా శంకర్, కత్తుల సంజీవ, పట్టణ పార్టీ అధ్యక్షు లు బోనగిరి దేవేందర్, కార్యదర్శి సందినేని జనార్ధన్‌రావు, కౌన్సిలర్లు ఊట్కూరి వెంకటరెడ్డి, ఆలకుంట్ల మోహన్‌బాబు, మారగోని గణేష్, జెర్రిపోతుల భాస్కర్‌గౌడ్, గోగుల శ్రీనివాస్, ఇబ్రహీం, ఎడ్ల శ్రీనివాస్‌యాదవ్, వట్టిపల్లి శ్రీనివాస్, యామా దయాకర్, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, రావుల శ్రీనివాస్‌రెడ్డి, హసన్ సలీం, దొడ్డి రమేష్, సైదులుగౌడ్, కాసం శేఖర్, పి.జనార్ధన్‌రావు, రాజేందర్, వీరమల్లు, భాస క్ర్, అంజిబాబు, కంకణాల వెంకటరెడ్డి, సింగిరికొండ శివకుమార్, దోనాల నాగార్జునరెడ్డి, పట్టణ మహిళ అధ్యక్షురాలు దుబ్బ రూప, మామిడి పద ్మ, యాట జయప్రదరెడ్డి, కత్తుల సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో స్వామివారికి సహస్రనామ ఫల పుష్పార్చన

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 13 ప్రభాతవార్త

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానం లో గురువారం ఉదయం 9గం.లకు ఆషాఢమాసం బహుళ ఏకాదశి కృత్తిక నక్షత్రయుక్తమున శ్రీస్వామివారికి 9వ సహస్రనామ ఫలపుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర ్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి లక్ష్మణరావు, ఆలయచైర ్మన్ గండు సైదులు, ధర్మకర్త సురభికుషేల్, ఎంపివో లావణ్య, చింత్రియాల దేవాలయ చైర్మన్ మూలగుండ్ల బసివిరెడ్డి, బ్రహ్మారెడ్డి, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, వై.కిరణ్‌గౌడ్, వై.రమేష్, వై.ఉపేందర్, వై.గోపాలకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్, బిజెపిపార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరికలు

మునుగోడు జూలై 13 ప్రభాతవార్త



కోతులారం గ్రామం బిఆర్ఎస్, బిజెపి పార్టీలనుండి గురువారం మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ చల్లమల కృష్ణారెడ్డి నాయకత్వంలో పని చేయడానికి పలువురు ముఖ్య నేతలు కలిసిరావడం రిగింది. చేరినవారిలో కోతులారం మాజీ సర్పంచ్ కందుల అంజయ్యగౌడ్, బిఆర్ఎస్ కోతులారం ఉపాధ్యక్షులు గుండు చెన్న కృష్ణగౌడ్, సీనియర్ నాయకులు కందుల పెంటయ్యగౌడ్, బిజెపి ముఖ్య యువ నాయకులు కందుల రవికుమార్ గౌడ్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండలపార్టీ అధ్యక్షుడు సురిగి నర్సింహగౌడ్, కోతులారం ఉప సర్పంచ్ కందుల నర్సింహగౌడ్, 7వ వార్డ్ మెంబర్ అంజయ్యయాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు ఏపూరి యాదయ్య,జిఆర్ఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ చైర్మన్ గుర్రం ప్రవీణ్‌గౌడ్, కోశాధికారి కందుల వెంకటేష్‌గౌడ్, గుర్రం వెంకటేష్‌గౌడ్,గుర్రం హరికృష్ణగౌడ్, సూర్యప్రకాశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

నూతనకల్ 13 ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తుంటే దానికి విరుద్ధంగా విదేశాల్లో తిరుగుతూ ప్రతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతులను హేళన చేస్తూ మాట్లాడిన దురహంకారానికి నిరసనగా మండల కేంద్రంతో పాటు తాళ్ల సింగారం సబ్ స్టేషన్ ముందు గురువారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతుల గురించి అనాలోచితంగా మాట్లాడిన రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి, శంకర్‌నాయక్, నరసింహారావు, సజ్జన్ నాయక్, సురేందర్‌నాయక్, సాయిలుగౌడ్, సైదిరెడ్డి, లింగరాజు, ప్రశాంత్‌రెడ్డి, లింగయ్య, వెంకన్న, సైదులు, గంగయ్య, నాగునాయక్, విజయ్, యాదగిరి, వెంకన్న, లింగమల్లయ్య, సురేష్, వెంకన్న, మహేష్, ప్రవీణ్, నరేష్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో ఈ నెల 15న స్పాట్ అడ్మిషన్లు

తుంగతుర్తి 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సాంఘీక గురుకుల బాలికల పాఠశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్‌లో చేరబోయే విద్యార్థులకు ఈ నెల 15న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్యామలత తెలిపారు. గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కళాశాలలో ఇంటర్మీడియేట్ ప్రథమ సంవత్సరంలో మిగిలిపోయిన సీట్లకు ఎస్సీ, ఎస్టీ, ఓబిసి మైనార్టీ అర్హత గల విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు హాజరుకావాలని కోరారు. హెచ్ఈసి, సిఈసి, ఒకేషనల్ గ్రూపులలో ఖాళీలు ఉన్నాయని అర్హత గల విద్యార్థినీలు ఉదయం 9.30 గంటలకు మధ్యాహ్నం 12.30 గంటల వరకు స్పాట్ అడ్మిషన్ల కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆసక్తి గల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు మూడు సెట్ల జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని కోరారు.

# డాన్‌బోస్కో కళాశాలలో వేడుకలు

**చండూరు రూరల్,13జూలై,ప్రభాతవార్త:**

చండూరు అంగడిపేట మున్సిపాలిటీలోని డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో గత 10 సంవత్సరాలుగా పనిచేసిన ఉపాధ్యాయుడు రాజేష్ పుట్టినరోజు జరుపుకున్న ఫాదర్ నరేష్‌లను గురువారం కళాశాల విద్యార్థులు ఘనంగా సన్మానించారు. గురువులకు పట్టాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఫాదర్ రాజేష్ మాట్లాడుతూ దైవ సేవతో పాటు విద్యార్థులకు విద్యను అందించడం సంతోషంగా ఉందని, అదేవిధంగా విద్యార్థులు గురువులపట్ల చూపుతున్న గౌరవం ఆనందాన్ని కలిగించిందని అన్నారు. విద్యార్థులు విద్యతోపాటు మంచి క్రమశిక్షణ అలవర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని, తల్లిదండ్రులకు, కళాశాలకు గుర్తింపు తీసుకురావాలని కోరారు. కోశాధికారి ఫాదర్ నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు ఇతరులకు సహాయం చేయాలనే సంకల్పం కలిగి ఉండాలని, ఇతరులకు సేవ చేయడంలో ఆనందంగా ఉంటుందని, సేవా మార్గంలో పయనించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ బాలశౌరి మాట్లాడుతూ గురువులకు పట్టాభిషేకం, పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం గొప్ప విషయం అని విద్యార్థులను కొనియాడారు. ఉపాధ్యాయులు రాజేష్, ఫాదర్ నరేష్ ఇరువురు విద్యార్థులకు విద్యనందించడం అభినందనీయం అని వారు సంస్థకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన రాజేష్, ఫాదర్ నరేష్‌లకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినోద్ , రమేష్, చారి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి నోరు అదుపులో ఉంచుకుని మాట్లాడాలి

**...ముడిగా ఎర్రన్నయాదవ్**

**చండూరు రూరల్,13జూలై,ప్రభాతవార్త:**



రైతులకు 24గంటల కరెంటు అవసరం లేదు, 3గంటల విద్యుత్ చాలు అంటూ టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ,నోరు అదుపులో ఉంచుకుని మాట్లాడాలని చండూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ముడిగా ఎర్రన్న యాదవ్ అన్నారు. గురువారం ఆయన చండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులు బోరు నీళ్లతో పొలాలు పండించుకుంటూని, బోరుకింద 4ఎకరాలు పారాలంటే 24గంటల కరెంటు అవసరం అని అన్నారు. అందుకే రైతు కుటుంబంలో పుట్టిన బిడ్డ అయిన ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల బాధలు తెలిసి 24గంటల ఉచిత కరెంటు ఇస్తున్నారని, అదేవిధంగా రైతు బీమా, రైతుబంధు పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. రైతులకు పెట్టిన పథకాలను కించపరుస్తూ మాట్లాడితే ఊరుకునేది లేదని ,రానున్న ఎన్నికల్లో తెలంగాణ రైతులు రేవంత్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పడానికి ,కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

# గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

**పెద్దవూర, జూలై 13 ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాల పెంపు పర్మినెంట్ చేయాలని రాష్ట్రవ్యాప్త నిరోధక సమ్మెలో భాగంగా గురువారం 8వ రోజు రైతు సంఘం జిల్లా నాయకులు కూన్‌రెడ్డి నాగిరెడ్డి సంఘీభావం తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని వేతనాలు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరీల ద్వారా వేతనాలు ఇవ్వాలన్నారు. నిర్ణయించిన మినిమం బేసిక్ రూ.19,000 చెల్లించాలని, ఆలోపు జీవోనెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600, ఆపరేటర్లకు, డ్రైవర్లకు, బిల్‌కలెక్టర్లకు రూ.19,500 నిర్ణయించాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సహజ మరణానికి ఇన్సూరెన్స్ పథకానికి రూ.5లక్షల పెంచాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4లేబర్ కోడ్‌లను రద్దు, ట్రాక్టర్ డ్రైవర్లకు పంచాయతీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వాలన్నారు. కార్మికులపై వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండలాధ్యక్షులు కూన్‌రెడ్డి మంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూరె ప్రభాకర్, కృష్ణ, శ్రీను, వెంకటయ్య, యాదమ ఓమ, సైదమ్మ, శంకర్, పాపమ్మ అలివేలు, చెన్నారెడ్డి, మధు, వెంకటమ్మ, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కొండమల్లేపల్లి సబ్‌స్టేషన్‌లో రైతులతో కలిసి బిఆర్ఎస్ నాయకుల ధర్నా

**కొండమల్లేపల్లి, జూలై 13 ప్రభాతవార్త**



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గురువారం సబ్‌స్టేషన్ ఆవరణ వద్ద ఎంఎల్ఎ రవీంద్రకుమార్ నాయక్ ఆదేశానుసారం తెలంగాణ రైతులకు వ్యతిరేకంగా రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, జడ్‌పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్‌ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు రైతులు పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రైతుబంధు మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకి అన్నారు. తెలంగాణ రైతుల ఎదుగుదల ఇష్టంలేని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ రైతులకు 24గంటల కరెంటు వద్దు 3గంటల కరెంటు చాలు అని రైతులకు వ్యతిరేకంగా పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. రైతులకు వ్యతిరేకంగా మాట్లాడే కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణకు అవసరమా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వమే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం కిరికిరి చేస్తే రైతుల వద్ద ధాన్యం కొన్న ఘనత కెసిఆర్‌దే అన్నారు. ప్రజలకు అండగా నిలుస్తున్న బిఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు బాగుపడాలంటే మరోసారి బిఆర్ఎస్ అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి వస్కుల కాశయ్య, ఉపసర్పంచ్ గంధం సురేష్, సర్పంచులు గుండెబోయిన లింగం యాదవ్, రమావత్ రమేష్ నాయక్, రమావత్ రాజేశ్వరి దీప్లాల్, రమావత్ రాములు నాయక్, రమావత్ బీమ్‌సింగ్, బద్దు నాయక్, అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్; మడుగుల యాదగిరి, పట్టణ అధ్యక్షుడు ఎలిమినేటి సాయి, రమావత్ తులసిరామ్, గుమ్మడవల్లి మాజీ ఉపసర్పంచ్ షేక్ జహంగీర్, మధునాయక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సైదిరెడ్డి, శంకర్ నాయక్; ముడావత్ పాండునాయక్, ఇస్లావత్ గోవింద్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## మిని గురుకులంలో విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేసిన ఎంపిపి

**పెద్దవూర, జూలై 13 ప్రభాతవార్త:**



నాగార్జునసాగర్ నియోజకవర్గం స్థానిక పెద్దవూర మండలంలో ఉన్న మిని గురుకులంలో విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులను పెద్దవూర ఎంపిపి చెన్ను అనురాధసుందర్‌రెడ్డి గురుకులంలో పిల్లల తరగతి గదులు, భోజనం ని పరిశీలించి పిల్లల విద్యకై, సదుపాయాలకై నిరంతరం మేము పని చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితో పాటు పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య, పెద్దవూర ఎంపిటిసి పులిమాల కృష్ణారావు, బాణావత్ శ్రీను, రమావత్ నరేష్‌నాయక్, బూర్గు శ్రవణ్, అశోక్, జిల్లా పవన్, మండల నాయకులు, విద్యార్థి సంఘం నాయకులు, గురుకుల ఉపాధ్యాయ బృందం, గురుకులం విద్యార్థుల పాల్గొన్నారు.

## ఒంటికాలిపై నిల్చుని పంచాయతీ కార్మికుల నిరసనలు

**చౌటుప్పల్, జూలై 13 ప్రభాతవార్త**



గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన దీక్షా శిబిరంలో గురువారం ఒంటి కాలిపై నిల్చుని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులచే వెట్టి చాకిరి చేయిస్తుందన్నారు. వారి న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. అర్హులైన కార్మికులను బిల్ కలెక్టర్లుగా, పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి.పాషా, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, గుడ్డేటి పాపయ్య, ఎలువర్తి నర్సింహా, భిక్షపతి, శంకర్, శివాజీ, భాస్కర్, విజయ్, శ్రీశైలం, దశరథ, సాయికుమార్, ధనుంజయ్య, మారమ్మ, మంజుల, లక్ష్మమ్మ, అండాలు తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చౌటుప్పల్, జూలై 13 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలం ఖైతాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త తగరం స్వప్న అనారోగ్యంతో బాధపడుతుండగా రాజీవ్ స్మారక భవన్ ట్రస్టు చైర్మన్ డా॥రావుల మాధవరెడ్డి మంజూరు చేసిన రూ.15 వేల నగదును ట్రస్టు కార్యదర్శి ఎం.ఎ.ఖయ్యూం గురువారం అందజేశారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముప్పిడి సైదులుగౌడ్, గోపి సుధా కర్, మల్కాపురం నర్సింహా, తరగం నరహరి, నాగరాజు తదితరులున్నారు.

# రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే






ఆలేరు, జూలై 13, ప్రభాతవార్త : రైతుల శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పట్టణ కేంద్రంలో ఏఎన్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ బారతదేశానికి అన్నం పెట్టే ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని రైతులను నిండుగా ముంచిన ప్రభుత్వం కాంగ్రెస్ అని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టాలని అన్నారు. డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రబుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంట్ సరపరా చేస్తుందని అన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రైతులకు మూడు గంటలు కరెంట్ చాలు అని, కాంగ్రెస్ పార్టీ రైతుల వ్యతిరేకి అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రబుత్వంలో ఒక లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం పండించేవారని, తెలంగాణ ప్రబుత్వంలో కోటి 30 లక్షల ధాన్యం టన్నుల ధాన్యం పండిస్తున్నారని చెప్పారు. సస్యశ్యామలంగా మారిందని కొనియాడారు. రేపు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మూడు గంటలు మూడు గంటలే ఇస్తుందని, అందుకే మూడు గంటల కరెంట్ కావాలా 24 గంటల కరెంట్ కావాలని అని ప్రజలను ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే ఏర్పడుతుందని బీమా వ్యక్తం చేశారు. మాజీ మంత్రి మోతుపల్లి నర్సింహులు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాల ఎక్కడినుండైనా పోటీకి సిద్ధమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశిస్తే పోటీ చేయడానికి ఎక్కడి నుండి అయినా కేసీఆర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని అన్నారు. కేసీఆర్ ఆశీస్సులు నాకు ఖచ్చితంగా ఉన్నాయని అన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేయకుండా ఉండడానికి నేనేమైనా సన్నాసినా అన్నారు. ఆలేరు నియోజకవర్గం నుండి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఘనత నాకే దక్కిందని చెప్పారు. ఏ పార్టీ అవకాశం ఇవ్వకపోయినా ఆలేరు ప్రజలు ఇండిపెండెంట్‌గా గుర్తించారు. అనంతరం గురువారం నూతన మార్కెట్ కమిటీ ప్రమాదం ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ ప్రభుత్వం హాయంలో ఎస్సీ రిజర్వేషన్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని, దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుబంధు రైతు బీమా ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని, ప్రపంచ రాష్ట్రాలన్ని తెలంగాణ వైపే చూస్తున్నాయని కొనియాడారు. ముందుగా స్థానిక పాల సెంటర్ నుంచి ఏఎన్ఆర్ గార్డెన్ వరకు డిజే సౌండ్‌లతో ఒగ్గు కళాకారులతో మహిళలు బోనాలతో బారీగా ర్యాలీ చేపట్టారు. నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మోత్కుపల్లి జ్యోతి, వైస్ చైర్మన్‌గా పోరెడ్డి శ్రీనివాస్ డైరెక్టర్‌లుగా కొరుకొప్పుల కిష్ణయ్య కుండే సంపత్, పత్తి వెంకటేష్, వాషికంటి శ్రీను, గుట్టపర్తి బాలరాజు, మార్ల నాగరాజు, చీర ఎగ్గి అశోక్, గూగుల్లో మోతి నాయక్, ఉప్పల్ అంటి సత్యనారాయణ, ఇల్లందుల మల్లేష్, ఇమిడి రామిరెడ్డి, ఏసీ రెడ్డి మహేందర్‌రెడ్డి, మార్కెట్ అధికారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మదర్‌డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, జెడ్‌పీ వైస్ చైర్మన్ బీకు నాయక్, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్, మండల అద్యక్షులు గంగుల శ్రీనివాస్, మాజీ పట్టణ మొరిగాడి వెంకటేష్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, మురళి, దయ్యాల సంపత్, యూత్ అద్యక్షులు పూల శ్రవణ్, ఆత్మ చైర్మన్ జెల్లీ నర్సింహులు, ముదికొండ శ్రీకాంత్, అంజన్‌కుమార్, పల్లె మహేష్, దొంతుల ఎల్లేష్, సంగి నాగరాజు, జింకల రామకృష్ణ, పంతం కృష్ణ, ఎండీ ఫయాజ్, మన్నె సంతోష్, అందె బారత్, ప్రశాంత్, మూర్చల రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి : జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు




సూర్యాపేట,జులై 13, ప్రభాతవార్త : జిల్లాలో యస్.సి./యస్.టి అట్రాసిటీ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పోలీస్, సంబంధిత అధికారులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావ్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటోరింగ్ కమిటీ సమావేశం లో జిల్లా యస్.పి. రాజేంద్రప్రసాద్, అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత కేశవ్, యస్. మోహన్ రావు తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా ప్రతి మూడు నెలలోకసారి సమావేశం ఏర్పాటు చేసి బాధితుల సమస్యల పై సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కోర్టులలో ఉన్న కేసులు పరిష్కారం అయ్యేలా కమిటీ సభ్యులు కృషి కూడా చేయాలని అన్నారు. జిల్లాలో 109 అట్రాసిటీ కేసుల పరిష్కారంలో భాగంగా ఇప్పటి వరకు 36 మందికి దాదాపు రూ.26 లక్షలు చెల్లించడం జరిగిందని తెలిపారు. సూర్యాపేట కోదాడ సబ్ సబ్ డివిజన్ల పరిధిలో 21 కేసులు వివిధ కారణాలతో పెండింగ్ లో ఉన్నాయని, బడ్జెట్ కేటాయింపు, కేసుల పరిష్కారం, పెండింగ్ కేసులు తదితర అంశాలపై కలెక్టర్ ఈ సందర్భంగా చర్చించారు. సమ సమావేశంలో భాగంగా కమిటీ సభ్యులు బాధితుల సమస్యలపై కలెక్టర్ కి వివరించారు. అనంతరం సబ్ డివిజన్ ల వారిగా వివిధ కేసుల పై సమీక్షించారు ఈ సమావేశంలో ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డి.యస్.డి.ఓ దయానంద రాణి, ఈ. డి యస్.సి. కార్పొరేషన్ శిరీష, డిటీడీఓ శంకర్, డి.యస్.పి లు నాగభూషణం, రవి, కమిటీ సభ్యులు సి.హేచ్. చిన్న రాములు, జి.సైదులు, యన్. ప్రకాష్ బాబు, జి.అచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు



## పోలీస్ శాఖ నేరాలు, గోరాలు, క్రైమ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి : డీసీపీ రాజేష్ చంద్ర



వలిగొండ ప్రభాతవార్త: పోలీస్ శాఖ నేరాలు, గోరాలు క్రైమ్స్ పై అప్రమత్తంగా వ్యవహరించాలని భువనగిరి జోన్ డీసీపీ రాజేష్ చంద్ర సూచించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో చౌటుప్పల్ డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. పోలీసులు నేరాల నియంత్రణకు అప్రమత్తంగా ఉండి శాంతి భద్రతల పరిరక్షణకు, అసాంఘిక కార్యక్రమ నిర్మూలణకు నిఘా పెంచి కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల పట్ల ఆలసత్యం వహిస్తే, మామూల్ల వసూలుకు పాటుపడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతందని సిబ్బందిని హెచ్చరించారు. కుటుంభతగాదాలలో కౌన్సిలింగ్ ద్వారా పరిక్షించి భరోసా నివ్వాలని అన్నారు. అందుకు భువనగిరిలో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భూతగాదాలలో పోలీసులు హద్దును దాటి వ్యవహరించవద్దని అన్నారు. గంజాయి, డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఏసీపీ మొగులయ్య, రామన్నపేట సీఐ మోతీరాం, చౌటుప్పల్ సీఐలు మహేష్, దేవేందర్, స్థానిక ఎస్ఐ పెంద్యాల ప్రభాకర్, ఎస్ఐలు దిలీప్, దేవేందర్, నాగరాజు, విక్రమ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నాగరాజు, లక్ష్మయ్య, స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళకు మౌలిక సదుపాయాల కల్పన త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి



ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ: నిర్మాణం పూర్తి అయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళకు మౌలిక సదుపాయాల కల్పన త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన చాంబర్‌లో హౌసింగ్ పిడి, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 8155 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు మంజూరు కాగా 294 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను పంపిణీ చేశామన్నారు. 2593 డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళ నిర్మాణాలు పూర్తయి పంపిణీ సిద్దంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆయా ఇల్లు నిర్మాణాలు పూర్తయి మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా డ్రైనేజీ, రోడ్లు, నీటి సదుపాయం, ఎలక్ట్రీసిటీ సౌకర్యాలు వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంకా కొన్ని మండలాలలో గ్రౌండింగ్ పూర్తి అయిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళు నిర్మాణంలో వివిధ దశలో ఉన్న వాటి పూర్తి వివరాలు ఆధికారులను,ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. పంపిణీకి సిద్దంగా ఉన్న ఇండ్ల వివరాలను స్థానిక శాసన సభ్యులకు తగు సమాచార నిమిత్తం తెలియజేయాలన్నారు. ఇంకా మండల స్థాయిలో ఏదైనా సమస్యలు ఉంటే ఆర్డీవోలు, తహాశీల్దార్‌లతో చర్చించాలన్నారు. అప్పటికి సమస్యలు పరిష్కారం కాకపోతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆయన అధికారులను కోరారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి రాజకుమార్, ఆర్అండ్‌బి బిఎస్ఇ నరసింహ, పిఆర్ఎస్ఈ జెబివికె ప్రసాద్, నల్లగొండ పంచాయతీ రాజ్ ఈఈ కె.తిరుపతయన్య, మిర్యాలగూడ, ఈఈ మాధవి, ఆర్అండ్‌బి ఈఈ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.